# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,174 | పేజీలు -12 | గురువారం - 23 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-


## 99.99 శాతం మందికి భవిష్యత్తే లేదు



- అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా యువత నుద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- రష్యాలోని అత్యంత ప్రతిభావంతులైన కొందరు యువతను ఉద్దేశించి రష్యాలోని లోమోనోసోవ్ మాస్కో స్టేట్ యూనివర్సిటీలో ఆయన చేసిన ప్రసంగం ఇపుడు నెట్టింట ఆందోళనకరంగా మారింది.

అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా యువత నుద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యాలోని అత్యంత ప్రతిభావంతులైన కొందరు యువతను ఉద్దేశించి రష్యాలోని మిగతా 2లో

## ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశాం

- ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ పేరుతో ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశామని.. కానీ కొన్ని మీడియా సంస్థలు కవరేజ్ చేయలేదని ట్రంప్ విమర్శించారు. తాజాగా ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్‌పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.




ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ పేరుతో ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశామని.. కానీ కొన్ని మీడియా సంస్థలు కవరేజ్ చేయలేదని ట్రంప్ విమర్శించారు. తాజాగా ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్‌పై మిగతా 2లో

## శాంతి చర్చలకు అమెరికా చర్యలే అడ్డంకి: ఇరాన్

- తమ నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ విదేశాంగ మంత్రి ఆగ్రహం




- తదుపరి విడత చర్చల్లో పాల్గొనడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని వెల్లడి
- అమెరికా ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోందని ఇరాన్ విమర్శ
- పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య తొలి విడత చర్చలు

అమెరికా చేపడుతున్న రెచ్చగొట్టే చర్యలు, కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనలు ఇరు దేశాల మధ్య శాంతి చర్చల కొనసాగింపునకు పెను ఆటంకంగా మారాయని ఇరాన్ తీవ్రంగా హెచ్చరించింది.

## కేసీఆర్ విద్యనే రేవంత్ ప్రయోగిస్తున్నారు



- కవితను అప్రూవర్‌గా మార్చండి
- అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు
- సభలో సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ తుపాకీ రాముడు మాటలే మాట్లాడారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

సభలో సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ తుపాకీ రాముడు మాటలే మాట్లాడారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధం వీణావాణి లాంటిందని పైకి వేర్వేరుగా కనిపిస్తున్నా ఈ రెండు పార్టీలు మిగతా 2లో

## జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ

# నాకు తెలుసు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం
- పాపాల భైరవుడు అధికారంలోకి రావాలని జీవన్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం
- 14 సార్లు బీఫామ్ ఇస్తే మోసం చేసి వెళ్లారని ఆగ్రహం
- జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.
- సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు.
- “ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి” అని ఒక పెద్దమనిషి అంటున్నారని, ఫామ్ హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలని ప్రశ్నించారు.
- లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెండా మోస్తే అధికారంలోకి వచ్చామని, మరి పాపాల భైరవుడు అధికారంలోకి ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్ద మనిషి చెప్పాలని అన్నారు.

### తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### 23న క్యాబినెట్ సమావేశం

### 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా



జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు .అనంతరం మాట్లాడుతూ, “ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి” అని ఒక పెద్దమనిషి అంటున్నారని, మిగతా 2లో

## తరుగు పేరుతో రైతులను దోచుకుంటే సహించేది లేదు



- హుజూరాబాద్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కౌశిక్ రెడ్డి
- తరుగు పేరుతో రైతులను నష్టపరుస్తున్నారని మండిపాటు
- ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్

వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హుజురాబాద్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మిగతా 2లో

## అందుకోసమే నితీశ్ కుమార్

# సీఎం పోస్టు వదులుకున్నారు

### ట్రంప్ ఆదేశాలతోనే ఇజ్రాయెల్‌కు

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించడం వల్లే ఇరాన్ యుద్ధానికి ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన చేపట్టారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు.
- ఎప్‌స్టీన్ ఫైళ్లు, అదానీ పుణ్యమా అని ట్రంప్ దూకమంటే దూకేందుకు మోదీ సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యానించారు.



తూత్తుకుడి: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించడం వల్లే ఇరాన్ యుద్ధానికి ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన చేపట్టారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎప్‌స్టీన్ ఫైళ్లు, అదానీ పుణ్యమా అని ట్రంప్ దూకమంటే దూకేందుకు మోదీ సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. మిగతా 2లో

## వైష్యమ్యాలు రగల్చొద్దు.. మీ మిత్రపక్షాల్ని కంట్రోల్ చేయండి



- ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు.
- రాష్ట్ర విభజనపై టీడీపీ మిత్రపక్షాల నేతలు చేస్తున్న వరుస ప్రకటనలపై అభ్యంతరం చేసిన పొన్నం.. తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తీస్తున్న ఆ వ్యాఖ్యల్ని సహించబోమన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి మిగతా 2లో

## 75 ఏళ్ల కురువృద్ధులే దిక్కా..

# తెలంగాణ యువత లేరా?

### ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

- ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న కల్వకుంట్ల కవిత
- మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- యూత్ రాజకీయాల్లోకి రావాలంటూ జాగృతి అధ్యక్షురాలు పిలుపు
- తన పార్టీలో యువతకు ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని వ్యాఖ్య



జగిత్యాలలో జరిగిన జీవన్ రెడ్డి చేరిక సభపై కవిత సెటైర్లు వేశారు. 75 ఏళ్ల కురువృద్ధులే నవ యువకులని, వారే తెలంగాణకు దిక్కు అని చెబితే.. మరి రాష్ట్రంలోని అసలైన యువత చచ్చిపోయారా?బ్రతికున్నారా? మిగతా 2లో

## బీఆర్ఎస్ చావును కేసీఆర్ కళ్లారా చూడాలి’



- కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్..
- తెలంగాణ బీజేపీ కీలక నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ రాజకీయ ప్రత్యర్థులపై నిప్పులు చెరిగారు.
- అటు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఇటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

తెలంగాణ బీజేపీ కీలక నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ రాజకీయ ప్రత్యర్థులపై నిప్పులు చెరిగారు. మిగతా 2లో

## కేసీఆర్ స్థాయి.. రేవంత్ స్థాయి ఏంటో

# ప్రజలకు తెలుసు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- జగిత్యాల సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం స్పందించిన తీరును తప్పుబట్టిన ఆయన, రేవంత్ రెడ్డికి కడుపుమంట, అక్కసు తప్ప మరేమీ లేదని విమర్శించారు.
- తన ఢిల్లీ పర్యటనపై సీఎంవో నుంచి వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.
- జగిత్యాల సభలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల గురించి అత్యంత హుందాగా మాట్లాడారని హరీష్ రావు పేర్కొన్నారు.
- జగిత్యాల, కాటారం సభలతో ప్రజలకు ఒక విషయం స్పష్టమైంది.
- తెలంగాణ కోసం తపించే కేసీఆర్ ఎవరో, చిల్లర మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి ఎవరో అందరికీ తెలిసిపోయింది అని అన్నారు.
- వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### రహస్యమేమీ లేదు.. ఢిల్లీ పర్యటనలపై కుండబద్దలు కొట్టిన హరీష్ రావు

### రహస్య భేటీలు రేవంత్‌కే అలవాటు..


### కాళేశ్వరంపై ఎలా ముందుకెళదాం?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగిత్యాల సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం స్పందించిన తీరును తప్పుబట్టిన ఆయన, రేవంత్ రెడ్డికి కడుపుమంట, అక్కసు తప్ప మరేమీ లేదని విమర్శించారు.తన ఢిల్లీ పర్యటనపై సీఎంవో నుంచి వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. జగిత్యాల సభలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల గురించి



అత్యంత హుందాగా మాట్లాడారని హరీష్ రావు పేర్కొన్నారు. జగిత్యాల, కాటారం మిగతా 2లో

## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ



- 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయారని ఆరోపణ
- మేం పాలన మార్పు కోరుకుంటున్నాం కానీ రేవంత్ రెడ్డికి కీడు జరగాలని కోరుకోవడం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ లేకుంటే ఆయన ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్న మిగతా 2లో

## దేవేందర్ నాయక్ రాథోడ్: పదవుల కోసం కాదు, ప్రజల కోసం నిలిచిన ఉద్యమ నాయకుడు



జగిత్యాల్ :లోకల్ గైడ్ రాజకీయాల్లో నిశ్శబ్దంగా, నిబద్ధతతో ముందుకు సాగుతున్న పేరు దేవేందర్ నాయక్ రాథోడ్. ఆయన కథ ఒక వ్యక్తి ఎదుగుదల కథ మాత్రమే కాదు, ఉద్యమాన్ని నమ్ముకున్న ఓ నిజాయితీ గల నాయకుడి ప్రయాణం.అడవిలో పుట్టి, సామాన్య కుటుంబంలో పెరిగిన దేవేందర్ నాయక్, కష్టాలను చూసి పెరిగాడు. కానీ అదే కష్టాలు ఆయనను ప్రజల మధ్యకి తీసుకువచ్చాయి. ప్రజల సమస్యలు తనవిగా భావించే స్వభావం ఆయనను రాజకీయాల్లోకి నడిపించింది.జిల్లాలో టీఆర్ఎస్ బి-ఫామ్‌పై గెలిచిన తొలి కౌన్సిలర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, జగిత్యాల్‌లో వరుసగా నాలుగు సార్లు కౌన్సిలర్‌గా గెలిచి తన స్థిరత్వాన్ని నిరూపించారు. ఇది కేవలం ఎన్నికల విజయం కాదు ప్రజల విశ్వాసానికి నిలువుటద్దం.ఇప్పటి రాజకీయాల్లో పదవులు సంపాదించిన వారు సంపదలు కూడబెట్టే కాలంలో, నాలుగు సార్లు గెలిచినా సొంత ఇల్లు కూడా లేని నాయకుడు దేవేందర్ నాయక్. ఇది ఆయన నిజాయితీకి, ఆయన త్యాగానికి నిదర్శనం.25 సంవత్సరాలుగా ఒకే పార్టీని నమ్ముకుని ముందుకు సాగిన నాయకుడు. తెలంగాణ ఉద్యమ కాలంలో పార్టీ పిలుపునకు స్పందించి, ప్రతి అడుగులోనూ అంకితభావంతో పనిచేసిన వ్యక్తి. ఎన్నో అవకాశాలు, ఆఫర్లు ఇతర పార్టీల నుంచి వచ్చినా, సిద్ధాంతాన్ని వదలని నాయకుడు."పార్టీ వల్ల ఆయన గెలవలేదు ఆయన వల్లే ఆ ప్రాంతంలో పార్టీ గెలిచింది" అని స్థానికులు చెప్పడం యాదృచ్ఛికం కాదు.అయితే రాజకీయ వాస్తవాలు వేరేలా ఉన్నాయి. వలస వచ్చిన నాయకులు సులభంగా ఉన్నత నాయకత్వాన్ని చేరుకుంటుంటే, ఇలాంటి నేలమట్ట నాయకులు మాత్రం ఇంకా ఎదురు చూస్తున్నారు. పెద్ద మీటింగ్‌ల్లో, కీలక సందర్భాల్లో ఆయనకు తగిన గుర్తింపు లేకపోవడం కార్యకర్తల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.ఒక గాడ్‌ఫాదర్ ఉంటే ఆయన రాజకీయ ప్రస్థానం ఎంమ్మెల్యే స్థాయిలో ఉండేదనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. కానీ దేవేందర్ నాయక్‌కు ఉన్న అసలైన బలం ఒక్కటే ప్రజలు.అధికారం ఉన్నా లేకపోయినా పార్టీ వెంటే నిలిచే ఇలాంటి నాయకులే అసలైన బలం. కష్టకాలంలో జెండాను మోసేవారే పార్టీని నిలబెట్టేవారు.ఇప్పటికైనా పార్టీ అధినేతలు ఇలాంటి ఉద్యమ నాయకులను గుర్తించి, వారికి తగిన స్థానం కల్పించాల్సిన అవసరం ఉంది. మధ్యవర్తులు లేకుండా నాయకత్వాన్ని కలిసే అవకాశాలు కల్పించాలి. 25 ఏళ్లుగా పార్టీని నమ్ముకున్న వారికి గౌరవం ఇవ్వాలి.దేవేందర్ నాయక్ రాథోడ్ కేవలం ఒక కౌన్సిలర్ కాదు నిజాయితీ, నిబద్ధత, త్యాగానికి ప్రతీక. పదవులు లేకపోయినా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకుడు.భవిష్యత్తులో పార్టీ బలంగా నిలవాలంటే, ఇలాంటి నేలమట్ట నాయకులే అసలైన బలం.

## సీతారామ ప్రాజెక్టు బాట పట్టిన మంత్రి తుమ్మల



లోకల్ గైడ్: ఖమ్మం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ములకలపల్లి మండలంలోని కమలాపురం నుండి అన్నపరెడ్డిపల్లి మండలంలోని తొట్టి పంపు వరకు సుమారు 20 కిలోమీటర్ల మేర ఉన్న సీతారామ ప్రాజెక్టు కాలవ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల. అనంతరం సత్తుపల్లి మండల పరిధిలోని యాతాల కుంట వద్ద జరుగుతున్న టన్నెల్ పనులను పరిశీలించి అధికారులకు తగి సూచనలు చేసిన మంత్రి తుమ్మల.

## మార్క్సిజం-లెనినిజం- మావో ఆలోచనా విధానమే దేశ విముక్తి సిద్ధాంతం

-సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కొల్లా లక్ష్మీనారాయణ



ఖమ్మం జిల్లా, కామేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 22 : మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. భూమి, భుక్తి, ఈదేశ విముక్తి కోసం 1969 లో రివిజనిస్టు నయా రివిజనిస్టులతో తగదింపులు చేసుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భవించిందన్నారు. ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించామన్నారు. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు, గిరిజనులకు పంచిపెట్టామన్నారు. అనేక గ్రామాలు నిర్మించామన్నారు. ప్రజలకు నిత్యం ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించామన్నారు. ప్రస్తుతం భారతదేశంలో మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాట్లాడే వాళ్ళపై నిర్బంధం ప్రయోగించి అణచివేస్తున్నారన్నారు. దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీల పైన రోజురోజుకు దాడులు కొనసాగిస్తున్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు, ధనిక వర్గాలకు, ప్రైవేటు శక్తులకు దోచిపెట్టే నిర్ణయాలు చేస్తున్నారన్నారు. దేశాన్ని తాకట్టు పెట్టి దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారు. మరోపక్క సామ్రాజ్యవాదం బుసలు కొడుతూ ప్రపంచ యుద్ధాలను ప్రేరేపిస్తున్నారన్నారు. మరోపక్క రాష్ట్రంలో దొంగలు పడి ప్రజల సంపదను యావత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలు, హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేని స్థితిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికార యంత్రాంగం ఉందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమే పనిగా పెట్టుకుని దోపిడీని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో దళారీ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దళారీ ప్రభుత్వాలను కూల్చివేయడానికి విప్లవకారులంతా ఐక్యం కావాలన్నారు. దేశంలో వర్గాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని అన్నారు. దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛా, సమానత్వంతో జీవించాలంటే మార్క్సిజం-లేనినిజం- మావో ఆలోచనా విధానంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. బూర్జువాలకు, భూస్వాములకు, పెత్తందారులకు, పెట్టుబడుదారులకు, సామ్రాజ్యవాదులకు ఊడిగం చేసే దళారీ నిరంకుశ ప్రభుత్వాలను కూకటి వేళ్ళతో కూల్చివేయాలన్నారు. నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల నాయకులు కోలా అప్పారావు, ఆంగోతు లాలు సిరిపురపు సూర్యం, వార్డు నెంబరు కోలా దర్గయ్య, షేక్ ఖాసిం, కోలా వెంకటయ్య, కోలా జగదీష్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సి ఎన్ ఎ పి ఎస్ ఒలింపియాడ్స్ 2025--26లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించారు.




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సిఎన్ఎపిఎస్:ఒలింపియాడ్స్ 2025--26లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఈ పరీక్షలలో 'హ' సిరీస్‌కు చెందిన రీజినల్ ఒలింపియాడ్ ఇన్ మ్యాథమెటిక్స్ ( ఆర్ఓఎం), జూనియర్ ఒలింపియాడ్ ఇన్ సైన్స్ అండ్ ఆస్ట్రానమీ ( జి ఓ ఎస్ ఏ), నేషనల్ టాలెంట్ ఎగ్జామ్ ( ఎన్ టి ఈ ఎక్స్) వంటి పరీక్షలతో పాటు; 'ఐ సిరీస్‌కు చెందిన అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్లైన ఐ ఎస్ ఎం పి, ×, ఐ ఎస్ ఈ ఓ ఐఎస్ఎస్ ఓ, ఐ ఎస్ సిఓ , ఐ ఎస్ కె ఓ పరీక్షలు కూడా ఉన్నాయి. విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు; ఇందులో 93 మంది విద్యార్థులు 'ఆల్ ఇండియా టాప్ 3' ర్యాంకులను సాధించగా, 321 మంది విద్యార్థులు 'టాప్ 10' స్థానాల్లో నిలిచారు. అంతేకాకుండా, 815 మంది విద్యార్థులు 'టాప్ 25'లో, 1661 మంది 'టాప్ 50'లో మరియు 3407 మంది 'టాప్ 100'లో ర్యాంకులను పొందారు. మొత్తంగా 1,55,829 మంది విద్యార్థులు అర్హత సాధించి, 81% విజయ శాతాన్ని నమోదు చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన మూడవ వార్షిక పురస్కార ప్రదానోత్సవంలో ఈ విజేతలను ఘనంగా సన్మానించారు. విద్యా రంగ ప్రముఖులు మరియు విశిష్ట అతిథులు హాజరైన ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎన్. చందన్‌బాబు (గణితం ఢ గణాంక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్) మరియు శ్రీ రోహిత్ పటేల్ (కస్టమ్స్ శాఖ సీనియర్ పన్ను సహాయకుడు, తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక కమిటీ సభ్యుడు) పాల్గొన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జనరల్ మేనేజర్ శ్రీ కె. గోపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పాఠశాలల పరిశోధన ఢ అభివృద్ధి విభాగాధిపతులు, నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తెలంగాణ రాష్ట్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు ( ఏజీఎంలు), మీడియా కోఆర్డినేటర్ వి నవీన్,కోఆర్డినేటర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యా విభాగాధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిఎన్ఎ పిఎస్ ఒలింపియాడ్స్ బృందం ( సిఎన్ఎపిఎస్ ఒలింపియాడ్స్ పాన్-ఇండియా లీడ్ శ్రీ జి. వెంకట నరేంద్ర కుమార్ నేతృత్వంలో) హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ మూడవ వార్షిక పురస్కార ప్రదానోత్సవంలో, జాతీయ స్థాయి విజేతలను ఘనంగా సన్మానించారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, వారికి ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులను, అలాగే వారి విజయంలో కీలక పాత్ర పోషించిన అంకితభావం కలిగిన బోధన మరియు బోధనేతర సిబ్బందిని ఈ సందర్భంగా వారు అభినందించారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పేదల గడప వద్దకే

సంక్షేమ పథకాలు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగింపు

ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్‌ల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి




ఖమ్మం, ఏప్రిల్ 22:లోకల్ గైడ్ :పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని తన క్యాంపు




కార్యాలయంలో బుధవారం ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్‌లకు చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గడప వద్దకే పథకాలను చేరవేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. అదనంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల రూపాయలు రుణమాఫీ, రైతులకు ప్రతి ఎకరానికి ప్రతి పంటకు 6 వేల రైతు భరోసా, సన్న బియ్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆపద సమయంలో పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, పేద పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాల్లో 2500 మంది విద్యార్థులు చదివే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు చెప్పారు.ప్రస్తుతం ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నాయని, ఈ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ఆపిందో చెప్పాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే సుమారు 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందజేస్తామని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేయలేదని, ప్రజలు ప్రతిపక్షాల నిరాధార ఆరోపణలను గమనిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం ఇచ్చి తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, ప్రజలు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ జయచందర్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 22. (లోకల్ గైడ్) "వరల్డ్ ఎర్త్ డే" సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్ నుండి మెయిన్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటినుంచే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. దేవేందర్ నాయక్ రాథోడ్: పదవుల కోసం కాదు, ప్రజల కోసం నిలిచిన ఉద్యమ నాయకుడుజగిత్యాల్ రాజకీయాల్లో నిశ్శబ్దంగా, నిబద్ధతతో ముందుకు సాగుతున్న పేరు --- దేవేందర్ నాయక్ రాథోడ్. ఆయన కథ ఒక వ్యక్తి ఎదుగుదల కథ మాత్రమే కాదు, ఉద్యమాన్ని నమ్ముకున్న ఓ నిజాయితీ గల నాయకుడి ప్రయాణం.అడవిలో పుట్టి, సామాన్య కుటుంబంలో పెరిగిన దేవేందర్ నాయక్, కష్టాలను చూసి పెరిగాడు. కానీ అదే కష్టాలు ఆయనను ప్రజల మధ్యకి తీసుకువచ్చాయి. ప్రజల సమస్యలు తనవిగా భావించే స్వభావం ఆయనను రాజకీయాల్లోకి నడిపించింది.జిల్లాలో టీఆర్ఎస్ బి-ఫామ్‌పై గెలిచిన తొలి కౌన్సిలర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, జగిత్యాల్‌లో వరుసగా నాలుగు సార్లు కౌన్సిలర్‌గా గెలిచి తన స్థిరత్వాన్ని నిరూపించారు. ఇది కేవలం ఎన్నికల విజయం కాదు --- ప్రజల విశ్వాసానికి నిలువుటద్దం.ఇప్పటి రాజకీయాల్లో పదవులు సంపాదించిన వారు సంపదలు కూడబెట్టే కాలంలో, నాలుగు సార్లు గెలిచినా సొంత ఇల్లు కూడా లేని నాయకుడు దేవేందర్ నాయక్. ఇది ఆయన నిజాయితీకి, ఆయన త్యాగానికి నిదర్శనం.25 సంవత్సరాలుగా ఒకే పార్టీని నమ్ముకుని ముందుకు సాగిన నాయకుడు. తెలంగాణ ఉద్యమ కాలంలో పార్టీ పిలుపునకు స్పందించి, ప్రతి అడుగులోనూ అంకితభావంతో పనిచేసిన వ్యక్తి. ఎన్నో అవకాశాలు, ఆఫర్లు ఇతర పార్టీల నుంచి వచ్చినా, సిద్ధాంతాన్ని వదలని నాయకుడు."పార్టీ వల్ల ఆయన గెలవలేదు... ఆయన వల్లే ఆ ప్రాంతంలో పార్టీ గెలిచింది" అని స్థానికులు చెప్పడం యాదృచ్ఛికం కాదు.అయితే రాజకీయ వాస్తవాలు వేరేలా ఉన్నాయి. వలస వచ్చిన నాయకులు సులభంగా ఉన్నత నాయకత్వాన్ని చేరుకుంటుంటే, ఇలాంటి నేలమట్ట నాయకులు మాత్రం ఇంకా ఎదురు చూస్తున్నారు. పెద్ద మీటింగ్‌ల్లో, కీలక సందర్భాల్లో ఆయనకు తగిన గుర్తింపు లేకపోవడం కార్యకర్తల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.ఒక గాడ్‌ఫాదర్ ఉంటే ఆయన రాజకీయ ప్రస్థానం ఎంమ్మెల్యే స్థాయిలో ఉండేదనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. కానీ దేవేందర్ నాయక్‌కు ఉన్న అసలైన బలం ఒక్కటే --- ప్రజలు.అధికారం ఉన్నా లేకపోయినా పార్టీ వెంటే నిలిచే ఇలాంటి నాయకులే అసలైన బలం. కష్టకాలంలో జెండాను మోసేవారే పార్టీని నిలబెట్టేవారు.ఇప్పటికైనా పార్టీ అధినేతలు ఇలాంటి ఉద్యమ నాయకులను గుర్తించి, వారికి తగిన స్థానం కల్పించాల్సిన అవసరం ఉంది. మధ్యవర్తులు లేకుండా నాయకత్వాన్ని కలిసే అవకాశాలు కల్పించాలి. 25 ఏళ్లుగా పార్టీని నమ్ముకున్న వారికి గౌరవం ఇవ్వాలి.దేవేందర్ నాయక్ రాథోడ్ కేవలం ఒక కౌన్సిలర్ కాదు --- నిజాయితీ, నిబద్ధత, త్యాగానికి ప్రతీక. పదవులు లేకపోయినా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకుడు.భవిష్యత్తులో పార్టీ బలంగా నిలవాలంటే, ఇలాంటి నేలమట్ట నాయకులే అసలైన బలం.

## కట్టుదిట్టమైన పర్యవేక్షణతో నాణ్యమైన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి.



లోకల్ గైడ్: ఖమ్మం..రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలివర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశంఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలుఅభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా కొనసాగింపుచింతపల్లి నుంచి ముత్తగూడెం వరకు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటిఏదులాపురం, :కట్టుదిట్టమైన పర్యవేక్షణతో నాణ్యమైన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో బుధవారం చింతపల్లి నుంచి ముత్తగూడెం వరకు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూనేడు శంకుస్థాపన చేసిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా పర్యవేక్షణలో



భాగస్వాములు కావాలని సూచించారు.ముత్తగూడెంకు గత కాలంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లు, లింకు రోడ్ల అభివృద్ధికి కలిపి రూ.16 కోట్ల 70 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధితో పాటు పేదల సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల వరకు రుణమాఫీ, రైతులకు ప్రతి ఎకరానికి ప్రతి పంటకు రూ.6 వేల రైతు భరోసా, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ, అదనంగా పేదలకు మరింత భరోసా కలిగించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం ఎక్కడా ఆగకుండా కొనసాగుతుందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని మంత్రి తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించాల్సిన అవసరం ఉందని, త్వరలోనే వీటిని చేపట్టి పూర్తి చేస్తామని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కూడా త్వరలో ప్రారంభ మవుతుందని మంత్రి వెల్లడించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ఈ బీటీ రోడ్డు నిర్మాణం ప్రజలకు అత్యంత అవసరమని తెలిపారు. మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మున్సిపాలిటీగా స్పష్టమైన మార్పు కనిపించాలంటే మంచి రహదారులు కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 6 కోట్ల 50 లక్షలతో నిర్మించే ఈ రోడ్డు పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తి అయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఈ రహదారి కనీసం 20 సంవత్సరాలకు పైగా ప్రజలకు ఉపయోగ పడేలా నిర్మించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్‌డబి ఎస్ఈ యాకోబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యార్థుల ప్రతిభ.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22. (లోకల్ గైడ్). సిఎన్ఎపిఎస్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవకార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. నల్గొండ లోని నారాయణ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థులు నిత్యా శ్రీ ఐఎస్ఇఓలో ఆలిండియా 1వ ర్యాంకు, యానాల హర్షవర్ధన్ రెడ్డి ఐఎస్ఇఓలో ఆలిండియా 10వ ర్యాంకు, నలపరాజు రుద్రన్ ఐఎస్ఎమ్ఓ లోఆలిండియా 8వ ర్యాంకు, కురువ తన్వి శ్రీ ఐఎస్ఎమ్ఓ లోఆలిండియా 10వ ర్యాంకు, కున్ రెడ్డి కన్విత ఐఎస్ఇఓలో ఆలిండియా 2వ ర్యాంకు, మందడి రిత్విక్ రెడ్డి ఐఎస్ఇఓలో ఆలిండియా 2వ ర్యాంకు, జెబా తబాసుమ్ జెఓస్ఆలోఆలిండియా 8వ ర్యాంకు, కొండొజు ధన్సిక సేవాలి ఐఎస్ఇఓలోఆలిండియా 4వ ర్యాంకు, కేతవత్ వైశాలి ఐఎస్ఇఓలోఆలిండియా 9వ ర్యాంకు, ఐటిపముల సహస్ర జెఓస్ఆలోఆలిండియా 8వ ర్యాంకు గోలి వర్షిత్ రెడ్డి ఐఎస్ఈఓ లో ఆలిండియా 10వ ర్యాంకులు పొందారు.మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు ల్యాప్ టాప్, మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు స్మార్ట్ వాచ్, ఇతర విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జి.ఎం. గోపాల్ రెడ్డి, ఏ.జీ.ఎం. శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ ప్రిన్సిపాల్ బోయపల్లి సైదులు, కొండకింది దివ్యారెడ్డిలు,ఆర్ అండ్ డి అనిల్, స్వాతి లక్ష్మీ . కోఆర్డినేటర్ రవిశంకర్,ప్రమీల పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి.

నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఏప్రిల్ 22 . (లోకల్ గైడ్). నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కట్టంగూర్, నకిరేకల్, కేతపల్లి మండలాల రెవెన్యూ , సివిల్ సప్లయ్ శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం తూకం, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు సమయానికి డబ్బులు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బ్రహ్మగిరిలో వీరబ్రహ్మేంద్ర స్వాముల ఆరాధన గురుపూజా మహోత్సవాలు

-ఏప్రిల్ 25-26 తేదీలలో రెండు రోజులపాటు భక్తి కార్యక్రమాలు

-ముఖ్యఅతిథిగా ఎంపీ డికె అరుణ, ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాసరెడ్డి లకు ఆహ్వాన

-పత్రిక అందజేసిన వి.పెద్ద నారాయణ చారి బృందం



మహబూబ్‌నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహబూబ్ నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో గల బ్రహ్మగిరి వద్ద జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురుపూజా మహోత్సవాలను 2026 ఏప్రిల్ 25, 26 తేదీలలో రెండు రోజులపాటు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన అభివృద్ధి కమిటీ వెల్లడించింది. కుటుంబ సమేతంగా భక్తులు హాజరై స్వామివారి కృపా కటాక్షాలను పొందాలని నిర్వాహకులు ఆహ్వానించారు. 2026 ఏప్రిల్ 25 శనివారం ఉదయం సుప్రభాతం, నామసంకీర్తనతో కార్యక్రమాలు ప్రారంభమై ధ్వజారోహణం, పుణ్యాహవాచనం, కలశస్థాపన, గణపతి పూజ నిర్వహిస్తారు. అనంతరం శ్రీ గోవిందమాంబ దేవి సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ శివలింగ, శ్రీ ఆంజనేయ స్వామి తదితర దేవతా మూర్తులకు అభిషేకాలు, హోమాలు జరుగుతాయి. స్థానిక పురవీధులలో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలకు యెవం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్సీ, ఎంపీ డీకే అరుణ,(మార్కెట్ కమిటీ చైర్మన్), మన్నె జీవన్ రెడ్డి (హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి), గుమాల సమత శ్రీనివాసులు (మేయర్), మారెపల్లి సురేందర్ రెడ్డి (డిప్యూటీ మేయర్), కె. సువర్ణ హరికృష్ణ (కార్పొరేటర్) తదితరులు హాజరవుతారు.మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. 2026 ఏప్రిల్ 26 ఆదివారం, స్వామివారి సజీవ సమాధి దినాన్ని పురస్కరించు కుని ఉదయం సుప్రభాతం, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహిస్తారు. ధార్మికోపన్యాసా లు, పురాణ ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత కచేరీలు జరుగుతాయి. మధ్యాహ్నం మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ (నారాయణ సేవ) ఉంటుంది. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ మహోత్సవాల నిర్వహణలో వి.పెద్ద నారాయణ చారి (విశ్రాంత ఉద్యోగి డి,ఎల్ పీసి) వడ్ల శేఖరాచారి, కందమూరి బ్రహ్మయ్య చారి, బి.ప్రభాకరా చారి, తిమ్మసానిపల్లి రవిచారి, పాల్ కొండ రఘుచారి, వి. నారాయణచారి, వీరబ్రహ్మాచారి (అడ్వకేట్), మనికొండ నర్సింహాచారి, బోయపల్లి అంజయ్య, కొండ విశ్వనాథంచారి, ఎనుగొండ విశ్వనాధాచారి తదితరులు పాల్గొంటున్నారు. పట్టణ మనుమయ సంఘం కార్యవర్గ సభ్యులు వి.రాఘవాచారి, వి. పాండాచారి, చిట్యాల రమేష్ చారి, వి.శ్యామ్ చారి, వి. శ్రీనివాసాచారి, వి.చిరంజీవి చారి, కె.కృష్ణాచారి, వి. రాజేందర్ చారి, యాదయ్య చారి, రవీంద్రచారి తదితరులు సహకరిస్తున్నారు. ఈ కార్యక్రమాలను శ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థాన అభివృద్ధి కమిటీ, విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ కూలర్స్ పంపిణీ

-ప్రజలకు సేవలందించడంలో ట్రస్ట్ సేవలు అభినందనీయం..సబ్ రిజిస్ట్రార్ సురేందర్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలోని జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ కూలర్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ట్రస్ట్ అధ్యక్షురాలు అశ్విత రెడ్డి చిన్నమెయిల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్య క్రమంలో కార్యాలయానికి వచ్చే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటర్ కూలర్స్ ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ సురేందర్ మాట్లాడుతూ..ప్రతిరోజూ ఈ కార్యాలయానికి అనేకమంది ప్రజలు వివిధ అవసరాల కోసం వస్తుంటారని, వారికి తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. అలాంటి అవసరాన్ని గుర్తించి ఎస్ ఆర్ ట్రస్ట్ ముందుకు వచ్చి వాటర్ కూలర్స్ అందించడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఇదే సందర్భంలో ట్రస్ట్ అధ్యక్షురాలు అశ్విత రెడ్డి చిన్నమెయిల్ మాట్లాడుతూ..సమాజానికి అవసరమైన సేవలు అందించడం తమ ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ అజ్మద్, శేఖర్, ట్రస్ట్ సభ్యులు చిలుక రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నేలకొండపల్లి:చర్యలు.... రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు

500 రూపాయల బోనస్ చెల్లింపు

రైతుల ఖాతాలలో త్వరగా పంట చెల్లింపులు జమ

నేలకొండపల్లిలో ప్యాక్స్ నాచేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటిలి





నేలకొండపల్లి,లోకల్ గైడ్:రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ నాచేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూపేదలు, రైతుల పక్షపాత ప్రభుత్వంగా, నిరుద్యోగ యువతకు అండదండలుగా, మహిళలకు తోబుట్టువులా ప్రతి ప్రాంతానికి అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించక పోయిన పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆనాటి పాలకులు వరి వేస్తే ఉరి అనే ఆంక్షలకు భిన్నంగా నేడు సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గతం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు వెనువెంటనే ఖాతాలలో నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. గత పాలకులు లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుంటే, మన ప్రభుత్వం ఆరు నెలల కాలంలోనే 21 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి 25 లక్షల మంది రైతన్నలకు రెండు లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు క్రింద 10 వేలు అందిస్తే మనం రైతు భరోసా క్రింద 12 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న గోదాముల కంటే 200 శాతం అధికంగా నిర్మాణం చేసేందుకు కార్యాచరణ చేపట్టామని, ప్రైవేటు రంగానికి దీటుగా రైతన్నల కోసం ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తుందని త్వరలోనే ఇవి రైతులకు అందుబాటులోకి వస్తాయని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు మనపై అప్పుల భారం మోపినప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమా లను అప్పులు, వడ్డీలు చెల్లిస్తూ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం సామాజిక మాధ్యమాన్ని ఆయుధంగా మార్చి అబద్ధాలను ప్రచారం చేసినప్పటికీ ప్రతి ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి తెలిపారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూజిల్లాలో అధికంగా మొక్కజొన్న పంట ఉందని, పాలేరు నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఆరు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఖమ్మం రూరల్ మండలంలో మరొక సెంటర్ ఓపెన్ చేయాలని మంత్రి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు తూర్పార పట్టి నాణ్యమైన పంటను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, నాణ్యత ప్రమాణాలు గల పంటలు వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. రోడ్లపై పంట వేసే సమయంలో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు పెట్టాలని లేకపోతే రాత్రి సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి కొనుగోలు కేంద్రాలకు సమీపంలో గల రైస్ మిల్లుకు పంట తరలిస్తున్నామని అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో విజయం సాధించిన తర్వాత మంత్రివర్యులుగా రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి అవసరమైన నిధులు ప్రభుత్వం చేత మంజూరు చేయిస్తూ, స్థానికంగా అభివృద్ధి పనులు త్వరగా జరిగేలా మంత్రి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా రోడ్లు, చెరువులు మరమ్మతులకు గురయ్యాయని , ఆ సమస్యలను నేడు మంత్రి పరిష్కరించారని అన్నారు. ఇంటిపై నుంచి వెళ్లే కరెంటు వైర్ల తొలగింపు సమస్య దశాబ్దాల నుంచి పెండింగ్ ఉన్నప్పటికీ మంత్రి పొంగులేటి చూపించిన ప్రత్యేక చొరవ కారణంగా నేడు సమస్య పరిష్కారం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, సంబంధిత అధికారులు, సెంటర్ ఇంచార్జీ బి. అశోక్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ కార్పొరేటర్ -కొమిరిశెట్టి సాయి బాబాకి జన్మదిన శుభాకాంక్షలు

-ప్రజాసేవలో అగ్రగామి నేతకు జర్నలిస్ట్ కృష్ణ అభినందనలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్, 105 గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన డైనమిక్ లీడర్ కొమిరిశెట్టి సాయి బాబా జన్మదినం సందర్భంగా హర్షాతిరేక వాతావరణం నెలకొంది. ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, సేవాభావంతో ముందుండే నాయకుడిగా, నీతి నిజాయితీ లు తన సొంతం బడుగు బలైన వర్గాలకు అతడే ధైర్యం, ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండే ఆయన, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. రాజకీయాలలోనూ, సామాజిక రంగంలోనూ ఆయన సాధించిన విజయాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ జర్నలిస్ట్ కృష్ణ మాట్లాడుతూ..కొమిరిశెట్టి సాయి బాబా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన ఎమ్మెల్యే గా ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, అనుచరులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు దీర్ఘాయుష్షు కోరుకున్నారు.

# దొంగతనాలు చేసే నేరస్థుడు అరెస్ట్.. దొంగిలించిన ఆస్తి స్వాధీనం

జగద్గిరిగుట్ట పోలీసుల చాకచక్యంతో చోరీ కేసుల పరిష్కారం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జగద్గిరిగుట్ట పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పలువురు చోరీ కేసులలో పాల్గొన్న దొంగతనాలకు అలవాటు ఉన్న నేరస్థుడిని అరెస్ట్ చేసి, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు, 21 ఏప్రిల్ 2026న విశ్వసనీయ సమాచారం ఆధారంగా మొహమ్మద్ సమీర్ ఖాన్ (24), నివాసం కోవ్వూర్, సికింద్రాబాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు మద్యం, గంజాయి అలవాట్లకు బానిసై విలాసవంతమైన జీవితం కోసం డబ్బు సంపాదించేందుకు చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. జగద్గిరిగుట్టతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా చోరీలు చేసినట్లు వెల్లడించాడు. కేసుల వివరాలు ఇలా ఉన్నాయి ఆల్విన్ కాలనీ నుంచి కెటిఎం బైక్, మొబైల్ ఫోన్లు చోరీ చేయడం, శుభోదయ కాలనీ నుంచి టీవీఎస్ జూపిటర్ స్కూటీని దొంగిలించడం వంటి కేసులలో నిందితుడు ప్రమేయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.రాత్రి వేళలలో పార్క్ చేసిన వాహనాలు, లాక్ చేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని తాళాలు పగలగొట్టడం లేదా ఓపెన్ హౌస్‌లలోకి ప్రవేశించి బైక్‌లు, మొబైల్ ఫోన్లు దొంగిలించేవాడని పోలీసులు వివరించారు. స్వాధీనం చేసిన ఆస్తి:పోలీసులు నిందితుడి వద్ద నుంచి ఒక సాంసంగ్ మొబైల్ ఫోన్, ఒక ఒప్పో మొబైల్ ఫోన్, ఒక టీవీఎస్ జూపిటర్ స్కూటీ, ఒక కెటిఎమ్ 200 బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు బైకులను నిందితుడి ఇంటి వద్ద నుంచి పట్టుకున్నారు. నిందితుడు గతంలో మాధాపూర్, సనత్‌నగర్, కూకట్‌పల్లి, ఎస్.ఆర్.నగర్, బేగంపేట్, అల్లాపూర్ ప్రాంతాలలో పలుచోట్ల చోరీ కేసులలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన వ్యక్తిగా గుర్తించారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర రెడ్డి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# కూకట్‌పల్లి కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన సభ్యులకు ఘన సత్కారం

-మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో విజేతలకు అభినందనలు



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కూకట్‌పల్లి కోర్ట్ బార్ అసోసియేషన్‌కు ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన నూతన పదాధికారులను మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బార్ అసోసియేషన్ సభ్యుడు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..న్యాయవాదులు సమాజానికి న్యాయం అందించే కీలక శక్తి. మీకు లభించిన బాధ్యతలు ప్రజల విశ్వాసానికి ప్రతీక. నిబద్ధతతో పనిచేస్తూ బార్ అసోసియేషన్ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు. అనంతరం అసోసియేషన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ..ఈ సన్మానం నిర్వహించిన మిరియాల ప్రీతమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్‌గా ఎన్నికైన గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సురేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్లు శ్రీదేవి, సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ శివప్రసాద్ గౌడ్, ట్రెజరర్ గోపాల్ రెడ్డి, లైబ్రరీ ట్రెజరర్ రాణి, స్పోర్ట్స్ సెక్రటరీ రమేష్, కల్చరల్ సెక్రటరీ శ్రీలత, లేడీ రిప్రజెంటేటివ్స్ ప్రత్యూష, పద్మజ, ఆదిత్యతో పాటు ఇతర ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# భావోద్వేగ అనుసంధానమే ప్రభావవంతమైన కథనం

-గీతం కార్యశాలలో సంభాషణ, నాయకత్వ నైపుణ్యాలపై దృష్టి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఆధ్వర్యంలో 'సంభాషణ, ప్రభావం' అంశంపై ఒకరోజు కార్యశాల జరిగింది. కార్పొరేట్ శిక్షకురాలు జూజర్ (జె) ప్రభావవంతమైన కథనం భావోద్వేగంతో అనుసంధానం కావాలని, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. వ్యంగ్యం, మితిమీరిన హాస్యం, సున్నిత అంశాల పట్ల జాగ్రత్త అవసరమని హెచ్చరించారు. నాయకత్వం, సంభాషణలో 'నాలుగు ఎం'లు-లక్ష్యం, సభ్యులు, మనస్తత్వం, పద్ధతి-ముఖ్యమని ఆమె వివరించారు. అలాగే 'మూడు ఈ'లు-వ్యక్తిత్వ ప్రభావం, శక్తివంతమైన భంగిమలు, అధికారంతో సంబంధం లేకుండా ప్రభావితం చేయడం-పై అవగాహన కల్పించారు. హార్వర్డ్ ప్రొఫెసర్ అమీ కడ్డీ భావనలు ప్రస్తావిస్తూ శరీర భంగిమలు మనస్సుపై ప్రభావాన్ని చూపుతాయని చెప్పారు. సంభాషణలో సంక్షిప్త వివరణ (10శాతం), సహానుభూతి (20 శాతం), భావవ్యక్తీకరణ (70 శాతం) కీలకమని పేర్కొన్నారు. కథాకథనాన్ని శక్తివంతమైన సాధనంగా వివరిస్తూ పాత్ర, సందర్భం, సంఘర్షణ, పరిష్కారం, సందేశం వంటి నిర్మాణాలను వివరించారు.'సంఘటన-చర్య-ప్రయోజనం', 'నిర్మాణం- భాగస్వామ్యం-విశ్లేషణ' విధానాలను పరిచయం చేశారు. విద్యార్థులను ఆకట్టుకునేలా బోధనను మెరుగుపరచడం, అధ్యాపకుల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా మాస్టర్ క్లాస్ నిర్వహించారు. కోహెన్-బ్రాడ్ ఫోర్డ్ ప్రభావ నమూనాను కూడా పరిచయం చేశారు. ఈ కార్యశాలలో ముఖాముఖి చర్చలు, ఆచరణాత్మక అభ్యాసాలు నిర్వహించగా, సీఏఐఏకు చెందిన మోసెస్ కోటికెలా సమన్వయం చేశారు.

## ప్రభుత్వ బోరు..ప్రైవేట్ దందా
## -మున్సిపాలిటీ నీటిని ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌కు మళ్లింపు

-అధికారుల నిర్లక్ష్యం పై అనుమానాలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ బోరు నీటిని ప్రైవేట్ వ్యాపారానికి వినియోగిస్తున్న ఘటన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మియాపూర్ సర్కిల్‌లో వెలుగులోకి వచ్చింది. ప్రజా ప్రతినిధులు, అధికారుల అండ లేకుండా ఇలాంటి దందాలు జరగవని స్థానికులు ఆరోపిస్తున్నారు. చందానగర్ రాజీవ్ బస్తి వద్ద శేరిలింగంపల్లి మున్సిపాలిటీ కాలంలో వేసిన బోరు ద్వారా గతంలో స్థానికులకు నీటి సరఫరా జరిగేది. ప్రస్తుతం ఆ బోరు నుంచి పబ్లిక్ ట్యాప్‌లకు వెళ్లే పైప్‌లైన్లు తొలగించి, రోడ్డు మధ్యలో పైప్‌లైన్ వేసి ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌కు మళ్లించినట్లు గుర్తించారు. అక్కడ నుంచి 24 గంటల పాటు నీటిని వ్యాపారంగా అమ్ముతూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్లు సమాచారం. ఇంటింటికీ నీటి సరఫరా ప్రారంభమైన తర్వాత పలు బోర్లు నిరుపయోగంగా మారడంతో, కొందరు వాటిని అక్రమంగా స్వాధీనం చేసుకుని వ్యాపారం చేస్తున్నారు. ఇదే సమయంలో చందానగర్ ప్రాంతంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ స్థలాలలో బోర్లు వేయడానికి అనుమతులు కఠినంగా అమలు చేస్తున్న రెవెన్యూ శాఖ, ప్రభుత్వ బోరును ప్రైవేట్ ప్లాంట్‌కు మళ్లించి నీటి దందా జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై శేరిలింగంపల్లి మండల గిరిదావార్ ఆర్ల శ్రీను స్పందిస్తూ విషయం తమ దృష్టికి రాలేదని, వెంటనే విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మియాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ కూడా ఇదే విధంగా స్పందిస్తూ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ముని శిరీషకు పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని సుంకర ముని శిరీషను డాక్టరేట్ వరించింది. 'సంభావ్య మధుమేహ నిరోధక కారకాలుగా ఎన్-హెటెరోసైక్లిక్ సమ్మేళనాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ సంబంధిత మూల్యాంకనం' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బేడ దుర్గాప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ముని శిరీష డాక్టరేట్ పరిశోధన, టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ (టీ2డీఎం) నిర్వహణ కోసం నూతన చికిత్సా అణువులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిందని తెలియజేశారు. వినూత్న మెడిసినల్ కెమిస్ట్రీ, గ్రీన్ సింథసిస్ పద్ధతుల ద్వారా, భోజనం తరువాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలతో ముడిపడి ఉన్న కీలక ఎంజైమ్ లకు వ్యతిరేకంగా బలమైన నిరోధక చర్యను కలిగి ఉన్న ఆశాజనకమైన హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను ఈ అధ్యయనం గుర్తించినట్టు వివరించారు. వీటిలో కొన్ని సమ్మేళనాలు ప్రామాణిక ఔషధమైన అకార్బోస్ తో సమానమైన సామర్థ్యాన్ని ప్రదర్శించాయన్నారు. ఈ పరిశోధన, సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన మధుమేహ నిరోధ చికిత్సల అభివృద్ధికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుంది, భవిష్యత్ ప్రీ-క్లినికల్, క్లినికల్ పరిశోధనలకు బలమైన పునాదిని వేస్తుందని తెలిపారు. ముని శిరీష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకండి.
## ధరిత్రిని (భూమి), ప్రకృతిని కాపాడండి.

" అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం" సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22 . (లోకల్ గైడ్). సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కారణంగా దరిత్రితోపాటు, ప్రకృతి పెను విపత్తును ఎదుర్కొంటున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. " అంతర్జాతీయ మాతృ భూమి" దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని కేంద్రీయ విద్యాలయ వద్ద ఆయన జండా ఊపి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు, మీడియాను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల ప్రపంచం పెను ప్రమాదంలో చిక్కుకుందని, దీనివల్ల వాతావరణ, జల, భూమి కాలుష్యాలు ఏర్పడుతున్నాయని అన్నారు.మానవ తప్పిదాలు, వివాదాల వల్ల మనుషులతో పాటు, జంతుజాలానికి కూడా ప్రమాదం ఏర్పడిందని అన్నారు.ప్లాస్టిక్ వినియోగం అనంతరం డీకంపోస్టు చేయకపోవడం వల్ల ఇది భూమితోపాటు, ప్రకృతిని నాశనం చేస్తున్నదని, దీని నుండి బయట పడేందుకు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున మొక్కలు నాటి దరిత్రిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు . మొక్కలు నాటి సంరక్షించడంతోపాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ఒక వేళ వాడినట్లైతే తిరిగి దానిని వినియోగించడం, రీసైకిల్, చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలని, ఈ నినాదం ప్రతి గృహానికి వెళ్లే లా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అప్పుడే మనం భూమిని, ప్రకృతిని కాపాడగలుగుతామని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం లో భాగంగా ప్రతి ఒక్కరూ బయటికి, మార్కెట్ కు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా కాటన్ చేతి సంచులు వాడాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కు బదులు స్టీల్ , మట్టి బాటిల్స్ వాడడం, ప్లాస్టిక్ మెటీరియల్ వాడకుండా చూడాలని, ఈ విషయంపై అన్ని చోట్ల అవగాహన కల్పించాలని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా అన్నిచోట్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రకృతిని కాపాడే అంశంపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు."అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం" సందర్భంగా ప్రతి ఒక్కరు భూమి కి ప్రతిరూపమైన అమ్మను గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేయాలని, అప్పుడే మనం అనుకున్న అందమైన జీవితాన్ని గడపగలుగుతామన్నారు.ఈ సందర్భంగా ర్యాలీకి హాజరైన వారందరి చేత "అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవ" ప్రతిజ్ఞను చేయించారు. అంతేకాక అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులు విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రాజశేఖర్ ,జిల్లా యువజన క్రీడల అభివృద్ధి శాఖ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ,జిల్లా సైన్స్ అధికారి తదితరులు ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

## వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి.

ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని 23న ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22. (లోకల్ గైడ్) తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ మండలం కొత్తపల్లి లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సర్కార్ తీసుకొచ్చిన వి బి జి రామ్ జి చట్టం వలన ఉపాధి హామీ కూలీలు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు రోజుకు రెండుసార్లు ఫోటోలు అనడం వలన ఫోటోలు తీయడంలో ఆలస్యం కావడం నెట్వర్క్ కూడా కొన్నిచోట్ల లేకపోవడం వలన అదనపు సమయాన్ని కేటాయించవలసి వస్తుంది వెంటనే ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఉపాధి హామీ పనుల్లో నెలలు గడిచిన వేతనాలు రాకపోవడం వల్ల కూలీలు ఉపాధి సిబ్బంది సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . ఉపాధి హామీ కూలీలకు, సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రోజుకు 800 రూపాయల కూలీ , సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, పనిముట్లు గడ్డపార, తట్ట, పారా కొనుగోలు చేసి ఇవ్వాలని , మంచినీటి సౌకర్యం , టెంటు సౌకర్యం కల్పించాలని, వ్యవసాయ కూలీలు వడదెబ్బతో చనిపోతే ఆ కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని , కూలీలు చేయగలిగిన పనులను మాత్రమే చేయించాలని, వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ . 23న నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధి హామీ కూలీలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పి రేణుక ఉపాధ్యక్షులు బ్రహ్మచారి కార్యదర్శి అంజయ్య సహాయ కార్యదర్శి ఎన్ లింగమ్మ కోశాధికారి బి సత్యమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గుల్మోహర్ పార్క్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగింపు

-ప్రధాన కార్యదర్శిగా తన్నేరు వెంకటేశ్వర్లు 17వ సారి ఏకగ్రీవ ఎన్నిక

-అధ్యక్షులు ఖాసిం సార్ కు శుభాకాంక్షలు వెల్లువ




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి పరిధిలోని గుల్మోహర్ పార్క్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజి. నం. 4879-96) 2026-2028 కాలానికి సంబంధించి నిర్వహించిన జనరల్ బాడీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయి. ఈ ఎన్నికలను నియమిత ఎన్నికల సంఘం పర్యవేక్షణలో నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్లు ఏప్రిల్ 12, 2026న స్వీకరించగా, ఏప్రిల్ 15 వరకు ఉపసంహరణకు అవకాశం కల్పించారు. అనంతరం ఏప్రిల్ 16న నామినేషన్ పత్రాల పరిశీలన జరిపి, సంఘ నియమ నిబంధనలకు అనుగుణంగా పరిశీలించిన తర్వాత అన్ని పదవులకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా షేక్ ఖాసిం (ప్లాట్ నెంబర్ 375), ఉపాధ్యక్షుడిగా ఎం.మోహన్ రావు (ప్లాట్ నెంబర్ 54), ప్రధాన కార్యదర్శిగా తన్నేరు వెంకటేశ్వర్లు (ప్లాట్ నెంబర్ 405), సంయుక్త కార్యదర్శిగా ఏ.ఎస్.ఎస్.శేఖర్ రావు (ప్లాట్ నెంబర్ 148), నిర్వహణ కార్యదర్శిగా పి.లక్ష్మి (ప్లాట్ నెంబర్ 370) ఎన్నికయ్యారు. కోశాధికారిగా బి.హెచ్.కిశోర్ బాబు (ప్లాట్ నంబర్ 351), సంయుక్త ఖజాంచీగా జె.దుర్గా ప్రసాద్ (ప్లాట్ నెంబర్ 316) బాధ్యతలు చేపట్టనున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా సమీర్ పటేల్ (ప్లాట్ నంబర్ 337) ఎన్నికయ్యారు. ప్రత్యేకంగా, ప్రధాన కార్యదర్శిగా తన్నేరు వెంకటేశ్వర్లు వరుసగా 17వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషంగా నిలిచింది. ఆయన సేవలను సంఘ సభ్యులు విశేషంగా ప్రశంసించారు. ఈ ఎన్నికలను డాక్టర్ సునీల్ సింగ్ ఎన్నికల అధికారిగా, సహాయకులుగా సిహెచ్ కుమార్, దేవికలు సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. సంఘ నియమావళి ప్రకారం ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు వారు ధృవీకరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి ఎన్నికల సంఘం శుభాకాంక్షలు తెలియజేసింది. కాలనీ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం కొత్త కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో గుల్మోహర్ పార్క్ కాలనీ కాలనీ వాసులు బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం...



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 లోకల్ గైడ్:నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని పలు గ్రామపంచాయతీలలో ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది. గొల్లమాడ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం... నియోజకవర్గంలోని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఈ రోజు నర్సాపూర్ మండలంలోని తిమ్మాపూర్, గొల్లమాడ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తిమ్మాపూర్ గ్రామంలో 90 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనం, పాఠశాల ప్రహరీ గోడ , మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదే విధంగా గొల్లమాడ గ్రామంలో 24 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమత్తు పనులు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యా వైద్యం సాగునీరు అందించడమే లక్ష్యంగా తాను ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నానని, 28 ప్యాకేజీ పై పలుమార్లు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ ప్యాకేజీ పూర్తయితే కుంటాల నర్సాపూర్ మండలాలకు 13 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.. తను శాసన సభ్యునిగా ఎన్నికైనప్పటినుంచి శాసనసభలో సమస్యలపై పలుమార్లు మాట్లాడడం జరిగిందని, అధికార పార్టీలో లేకున్నా అందరి సహకారంతో ప్రతి ఏట నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో లేని విధంగా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి 25 కోట్ల నిధులు, ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 220 కోట్ల రూపాయల నిధులు ఒకేసారి మంజూరు కావడం సంతోషకరమన్నారు. గతంలో లేని విధంగా తన హాయంలో అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. గొల్లమడ చెరువు ప్రధాన కాలువ సిసి లైనింగ్ కు నిధులు మంజూరు చేయిస్తానని, అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు ఇస్తానని చెప్పారు. వ్యాపారుల దోపిడీని అరికట్టేందుకు రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు గతంలో లేని విధంగా మొత్తం ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దశల వారిగా సబ్ సెంటర్లను పెంచనున్నట్లు చెప్పారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా తెలంగాణ వ్యాప్తంగా బస్సుల హారన్ల మోతలు నిలిచిపోయాయి...



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (లోకల్ గైడ్): నిర్మల్ ,భైంసా, డిపోలోని ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుతో ఆర్టీసీ డిపోలన్ని నినాదాలతో హోరెత్తిపోతున్నాయి. తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది. 32 డిమాండ్లను పరిష్కరించాలని ప్రతిపాదించినా ఒక్క డిమాండ్ పరిష్కరించేందుకు కూడా కమిటీ ముందుకు రాలేదు. మంగళవారం దాదాపు మూడు గంటల పాటు ప్రభుత్వం నియమించిన కమిటీ, ఆర్టీసీ కార్మిక నేతలు చర్చలు జరిపారు. తమ డిమాండ్లను పరిష్కరించేందుక ప్రభుత్వం ముందుకు రాలేదంటూ జేఏసీ నేతలు ప్రకటించారు. ప్రజా పాలన చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ తరహా పాలనే కొనసాగిస్తోందని విమర్శించారు. సమ్మెకు తమతో పాటు కలిసి రావాలని కాంట్రాక్టు ఉద్యోగులు, ఫారిన్ సర్వీస్ డ్యూటీ చేస్తున్న వారిని కూడా జేఏసీ అభ్యర్థించింది. మంగళవారం అర్ధరాత్రి నుండి సమ్మెకు దిగుతామని జేఏసీ ప్రకటించింది. త దీంతో రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులన్ని ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది.

## కాలేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నియమాకాన్ని టిఆర్ఎస్ మొదటి నుంచి తప్పుపడుతుంది.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (లోకల్ గైడ్)కాలేశ్వరం ప్రాజెక్టు పై పిసి గ్రేష్ కమిషన్ నియామకాన్ని టిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి తప్పు పడుతుంది అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . తమ అవినీతి ఎక్కడ బయటపడుతుందో అనే భయంతో కోర్టును ఆశ్రయించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని, దానిపై కొన్ని అంశాలపై కోర్టు స్టే తెచ్చుకుని ఇప్పుడు కేసు మొత్తం గెలిచినట్లుగా గోబెల్స్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా కొన్ని అంశాలపై చర్యలు తీసుకోవద్దని మాత్రమే హైకోర్టు సూచించిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన నాణ్యత లోపాలు, నిర్మాణ లోపాల కారణంగా ప్రాజెక్టుకు భారీ నష్టం జరిగిందని, వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బాధ్యత వహించాల్సింది వారే కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకోవడం అంటే అసలు దొంగలు ఎవరో తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు అవసరమైతే సీబీఐ దర్యాప్తు కూడా చేపట్టాలని ఈ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఈ అవినీతికి ఎవరు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ నేతలు ఏటీఎంలా ఉపయోగించుకున్నారని వ్యాఖ్యానించారని, ఆ మాట వాస్తవమా కాదా అనేది ప్రజలే గమనించాలని అన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం కూడా తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు.పదేళ్లపాటు అధికారంలో ఉండి దోచుకుని దాచుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇప్పుడు అహంకారంతో మాట్లాడడం సమంజసంగా లేదని అన్నారు. సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఆ పార్టీ నాయకునికి గుణపాఠంగా నిలవాల్సి ఉండగా, ఆయనకు ఇంకా జ్ఞానోదయం అయినట్లు లేదని అన్నారు.కమిషన్ల కోసం, స్వప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ప్రజల సొమ్మును దోచుకున్నారనేది తన విమర్శ మాత్రమే కాదని, ఇది ప్రజల్లో బలంగా ఉన్న అభిప్రాయమని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై పూర్తి నిజాలు వెలుగులోకి వచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు మా ప్రభుత్వ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..

## మార్క్సిజం-లెనినిజం-
## మావో ఆలోచనా విధానమే దేశ విముక్తి సిద్ధాంతం

-సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ

-కారేపల్లి కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి బుఖ్యా శివ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 22 : మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని పాత చన్నెగలగడ్డ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు.లి భూమి, భక్తి, ఈదేశ విముక్తి కోసం 1969 లో రివిజనిస్టు నయా రివిజనిస్టులతో తగదింపులు చేసుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భవించిందన్నారు. ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించామన్నారు. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు, గిరిజనులకు పంచిపెట్టామన్నారు. అనేక గ్రామాలు నిర్మించామన్నారు. ప్రజలకు నిత్యం ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించామన్నారు. ప్రస్తుతం భారతదేశంలో మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాట్లాడే వాళ్ళపై నిర్బంధం ప్రయోగించి అణచివేస్తున్నారన్నారు. దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీల పైన రోజురోజుకు దాడులు కొనసాగిస్తున్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు, ధనిక వర్గాలకు, ప్రైవేటు శక్తులకు దోచిపెట్టే నిర్ణయాలు చేస్తున్నారన్నారు. దేశాన్ని తాకట్టు పెట్టి దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారు. మరోపక్క సామ్రాజ్యవాదం బుసలు కొడుతూ ప్రపంచ యుద్ధాలను ప్రేరేపిస్తున్నారన్నారు. మరోపక్క రాష్ట్రంలో దొంగలు పడి ప్రజల సంపదను యావత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలు, హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేని స్థితిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికార యంత్రాంగం ఉందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమే పనిగా పెట్టుకుని దోపిడీని యధేచ్చగా కొనసాగిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో దళారీ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దళారీ ప్రభుత్వాలను కూల్చివేయడానికి విప్లవకారులంతా ఐక్యం కావాలన్నారు. దేశంలో వర్గాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని అన్నారు. దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛా, సమానత్వంతో జీవించాలంటే మార్క్సిజం-లేనినిజం-మావో ఆలోచనా విధానంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. బూర్జువాలకు, భూస్వాములకు, పెత్తందారులకు, పెట్టుబడుదారులకు, సామ్రాజ్యవాదులకు ఊడిగం చేసే దళారీ నిరంకుశ ప్రభుత్వాలను కూకటి వేళ్ళతో కూల్చివేయాలన్నారు. నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ప్రజా సంఘ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## నగరంలోని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి....

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

చర్చికాంపౌడ్ ఓవర్ బ్రిడ్జ్ మరమ్మత్తులకు చర్యలు చేపట్టండి

ప్రకాష్ నగర్, చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జి ని జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం ఏప్రిల్ 22:లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం నగరంలోని చర్చికాంపౌండ్, ప్రకాష్ నగర్ ఓవర్ బ్రిడ్జ్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జల ప్రస్తుత పరిస్థితి, మరమ్మత్తుల అవసరం, ట్రాఫిక్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్‌పై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్రిడ్జ మధ్యభాగంలో రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేసి వాహనాల ప్రయాణాన్ని సాఫీగా మార్చాలని సూచించారు. అలాగే, బ్రిడ్జ్‌పై ఉన్న గుంతలు, పగుళ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, బ్రిడ్జ్ మీద ఉన్న పూల కుండలలో మొక్కలు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, ప్రమాదాల సూచనలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న అన్ని పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ప్రభుత్వం బాధ్యత వహించాలి.

చర్చల ద్వారానే సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 22. (లోకల్ గైడ్).టీఎస్ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. నల్లగొండ బస్ డిపో వద్ద సమ్మెకు మద్దతు తెలుపుతూ కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి అందించాలని తెలిపారు. ఆర్టీసీ స్థలాలను ఈవీ బస్సుల కోసం ఇవ్వరాదని స్పష్టం చేశారు. అద్దె బస్సులను, అద్దె బస్సుల డ్రైవర్లను ఆర్టీసీలో విలీనం చేసి గతంలో మాదిరిగా జాతీయం చేయాలని కోరారు. ఆర్టీసీ రక్షణ కోసం, కార్మికుల సమస్యల సాధన కోసం చేపట్టిన ఈ సమ్మెను ప్రభుత్వం జటిలం కాకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. 2021 వేతన సవరణను 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయడంతో పాటు 2025 వేతన సవరణను కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ప్రతినెల రూ.400 కోట్లు ఆర్టీసీకి విడుదల చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి బెడ్ విన్నర్ పోస్టులను శాశ్వత ఉద్యోగాల కింద భర్తీ చేయాలని అన్నారు. ట్రేడ్ యూనియన్లపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఆర్టీసీ ఉద్యోగులపై పనిభారాలు తగ్గించి కండక్టర్లు, డ్రైవర్లపై కెఎంపిఎల్, ఈ పి కె వేధింపులు నిలిపివేయాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్ సిబ్బందిపై బలవంతపు బదిలీ ఉత్తర్వులను రద్దు చేయాలని, 2019 సమ్మె సమయంలో నమోదైన పోలీసు కేసులను ఎత్తివేయాలని అన్నారు. మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచి అన్ని కేటగిరీలలో ఖాళీలను భర్తీ చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల ఐక్యతతో ఈ సమ్మె జయప్రదం కావాలని, సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి, ఆర్ టి సి రాష్ట్ర జేఏసీ నాయ కులు బి. నరేందర్, యార చంద్రయ్య, జిల్లా నాయకులు ఎన్ ఆర్ సి రాజు,టిజె రావు,డిపో నాయకులు ఏ ఎల్ స్వామి, బి శంకరమ్మ,వి లెనిన్, ఎం నందం, మదర్, విరయ్య, యూసుఫ్,ఆర్ ఎస్ రాములు, సలాం,శ్రీను కార్మికులు తదితరులు ఉన్నారు.

## మిట్టపల్లిలో ఘనంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం --
## అభివృద్ధి పనులపై హరీష్ రావు హామీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఏప్రిల్22:సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ--జమదగ్ని కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలకు రూ.50 వేల విరాళం అందించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, మిట్టపల్లి గ్రామం అభివృద్ధిలో కల్పవల్లిగా నిలిచిందని, గత 10 ఏళ్లలో దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. కాళేశ్వరం నీళ్లతో ఈ ప్రాంతం పచ్చని పంట పొలాలతో కళకళలాడుతోందని తెలిపారు.రైతులు, గౌడన్నలకు సౌకర్యంగా ఉండేందుకు రూ.47 లక్షలతో ఫీడర్ చానల్ వద్ద బ్రిడ్జ్ మంజూరు చేశామని చెప్పారు. త్వరలోనే దేవాలయం వద్ద ప్రహరీ గోడ, సీసీ ప్లాట్‌ఫామ్ నిర్మాణం చేపడతామని, అలాగే రాజీవ్ రహదారి నుంచి మిట్టపల్లి గ్రామం వరకు డబుల్ రోడ్డు బ్రిడ్జ నిర్మాణం కూడా చేపడతామని హామీ ఇచ్చారు.రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో గ్రామంలో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లా కేంద్రంలోని మైనారిటీ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22 . (లోకల్ గైడ్)నల్గొండ పట్టణం రాంనగర్‌లోని పాత మోనా కాలేజీ ప్రాంగణంలో ఉన్న మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్



ప్లాన్‌లో భాగంగా జిల్లాలో సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ పాఠశాలలో జరుగుతున్న రోజువారీ కార్యక్రమాలు, విద్యార్థినులకు అందుతున్న వసతులను స్వయంగా పరిశీలించారు.పాఠశాల భవనం అంతటా పరిశీలించిన కలెక్టర్, కొన్ని చిన్నపాటి మరమ్మతుల అవసరాన్ని గుర్తించి, వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.డైనింగ్ హాల్ ,స్టోర్ రూమ్, వంటగది లో కూరగాయలను పరిశీలించారు. కిచెన్ చెత్త, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు . వేసవి సెలవుల సందర్భంగారెసిడెన్షియల్ పాఠశాల మూసే సమయంలో ఎక్స్పరి డేట్ అయిపోయిన వంట సరుకులు తీసేయాలన్నారు. పాఠశాలల పునఃప్రారంభం లోపు మైనర్, మేజర్ రిపేర్ల ను చేయించుకోవాలని చెప్పారు . అనంతరంవిద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. సివిల్ సర్వీసెస్ సాధించాలనే ఆశయంతో ఉన్న విద్యార్థినులను ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ , పుస్తకాలను జిల్లా యంత్రాంగం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినులు తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ చెప్పారు.సంక్షేమ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, మైనారిటీ రెసిడెన్షియల్ ఆర్‌సిఓ శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ షాహీన్ షేక్, ఉపాధ్యాయులు ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆగిన బస్సు చక్రాలు... అవస్థలు పడ్డ ప్రజలు



నారాయణపేట ఏప్రిల్ 22 (లోకల్ గైడ్):ఆర్టీసీ కార్మికుల సమ్మెతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఎక్కడి బస్సులు అక్కడేనిలిచిపోయాయి.బస్సులన్నీ డిపోలకే పరిమితం కావడంతో బస్సులు తిరగక ప్రజలు నానా అవస్థలు పడ్డా రు.సమ్మె విషయం తెలియక వివిధ పట్టణాలు,గ్రామాలకు వెళ్లేందుకు వచ్చిన ప్రయాణీ కులు బస్సులు లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది.ఇదే అదనుగా ప్రైవేటు వాహనదారులు ఇష్టమొచ్చినంత రెట్లు పెట్టీ ప్రయాణికులతో దండుకు న్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేశారు.నారాయణపేట ఆర్టీ సీ డిపో ప్రాంగణంలో టెంట్ వేసుకుని కార్మికులంతా సమ్మెకు దిగారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభు త్వంలో విలీనం చేయాలని, కార్మిక యూనియన్లు పున రుద్ధరించాలని,కారుణ్య నియామకాలు చేపట్టాలని ఇతర న్యాయమైన డిమాండ్ల ను వెంటనే అమలు చేయాల ని ఆర్టీసీ జే ఏ సి నాయకులు డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించేవరకి సమ్మె విర మించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.

## ఇది మాటల ప్రభుత్వం...చేతల ప్రభుత్వం కాదు

## ఆర్టీసీ కార్మికులకు అండగా బిజెపి

### బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ



నారాయణపేట ఏప్రిల్ 22 (లోకల్ గైడ్):రాష్ట్రంలో ఉన్నది చేతల ప్రభుత్వం కాదు కేవలం మాటల ప్రభుత్వం అని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,జిల్లా బిజెపి అధ్య క్షుడు సత్య యాదవ్ అన్నా రు.బుధవారం నారాయణ పేట డిపో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉద్యమిస్తే తప్పా ఏది అమలుకు నోచు కోదని అన్నారు.ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రెండున్నర ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. ఆర్టీసీ కార్మికులవి గొంతెమ్మ కోరికలు కావని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారని అన్నారు.గత ప్రభుత్వంలోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని చట్టం చేయడం జరిగిందన్నారు.చట్టాన్ని అమలు చేయడంలో ఈ ప్రభుత్వానికి వచ్చిన నష్టమే మని ప్రశ్నించారు.అలాగే కార్మికుల సంఘాలను పునరుద్ధరిస్తే వచ్చే నష్టం ఏమిటనిఅన్నారు.ఉద్యమిస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని, ఉద్య మిస్తేనే నారాయణపేట జిల్లా ఏర్పడిందని,ఉద్యమిస్తేనే 69 జి ఓ అమలు అవుతున్నదని అన్నారు.కార్మికులు సంఘటి తంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.మీ పోరాటానికి బిజెపి వెంట ఉంటుందని సంపూర్ణ మద్దతు ప్రకటించా రు.కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేశా రు.మద్దతు తెలిపిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,బిజెపి నాయ కులు జి.ఆర్ రెడ్డి,కౌన్సిలర్ సత్య రఘుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన శివారెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 22 (లోకల్ గైడ్): నారాయణపేట మండల పరిధిలోని బైరం కొండ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఘనంగా ప్రారంబించారు. ఈ కార్య క్రమంలో నాయకులు సిద్ధిరాంరెడ్డి ధర్మోజి సాయినాథ్ వడ్డే బాలప్ప సౌదామోని ఒమేష్ మరియు గ్రామస్తులు నాయకులు పాల్గొనీ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శివారెడ్డి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు కల్పించడం అభినందనీయం అని పేర్కొన్నారు. లబ్ధిదా రులు తమ సొంత ఇళ్లలో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె కు సిపిఎం మద్దతు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఏప్రిల్ 22 .( లోకల్ గైడ్) ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఎం మద్దతిస్తుందని ఆ పార్టీ నల్లగొండ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలిపారు. బుధవారం సుందరయ్య భవన్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు యాజమాన్యానికి వివిధ సంఘాల ఆధ్వర్యంలో వారి కోరికలు అనేక రూపంలో వినతిపత్రాలు ఇచ్చి నిరసన తెలియజేశారని, వారి కోరికలు సమంజసమని ఆయన అన్నారు. కార్మికుల కోరుతున్న మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీ నేపథ్యంలో కొత్త బస్సులు కొనుగోలు చేయాలని ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేటు వారికి కాకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్న డిమాండ్ల న్యాయమైనవి అని వారు తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికులకు

## 46 ఏళ్ల వయోపరిమితి జీవో పునరుద్ధరించాలి



నారాయణపేట ఏప్రిల్ 22 (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడే నిరుద్యోగుల 46 ఏళ్ల వయోపరిమితి జీవో ను పునరుద్ధరించాలని నిరుద్యోగులు హెచ్. నర్సింహా, రాధ కిషన్, నరేష్, రాహుల్, శివ అమర్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ 46 ఏళ్ల వరకు అవకాశం ఇస్తూ గతంలో జారీ చేసిన జీవో ఫిబ్రవరి 8 తేదిన ముగి సిందని తెలిపారు. ఒకవేళ 46 ఏళ్ల వయోపరిమితి జీవో పునరుద్ధరణ చేయకపోతే రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగులకు నష్టం కల్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల నుండి సకాలంలో నోటిఫికేషన్స్ వేయక, వేసిన నోటిఫికేషన్స్ ద్వారా వ్రాత పరీక్షలు నిర్వ హించి ఉద్యోగాలు సకాలం లో భర్తీ చేయకపోవడం వలన వేలాది నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు మానవతా దృక్పతం తో ఆలోచించి నిరుద్యోగ వయసును 46 ఏళ్లగా పునరుద్ధరించాలని కోరారు.

## హైకోర్టు తీర్పుతో కపటనాటకాలకు చెక్ -- బీఆర్ఎస్ నేతల హర్షం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఏప్రిల్ 22: రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు కాళేశ్వరం అంశంపై జరుగుతున్న రాజకీయ ఆరోపణలకు ముగింపు పలికిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, శ్రీహరి యాదవ్, ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, అబద్ధాలకు వేగం ఎక్కువైనా నైతికత, న్యాయబద్ధత ఉండవని ఈ తీర్పుతో మరోసారి స్పష్టమైందన్నారు.కొందరు నాయకులు తమపై వచ్చిన విమర్శలను తప్పించుకోవడానికి ఇతరులపై ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అంశంపై కమిషన్ల పేరుతో అనవసర వివాదాలు సృష్టించి, ప్రజా సమస్యల నుండి దృష్టి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఇకనైనా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలని వారు సూచించారు. లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజల నుండి తీవ్ర ప్రతిస్పందన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్, పర్శరాములు గౌడ్, మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నేడు (ఏప్రిల్ 23) ఉదయం 10-00 గంటలకు బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో జయంతి కార్యక్రమం నిర్వహణ

ఖమ్మం, ఏప్రిల్ - 22:లోకల్ గైడ్ :నేడు (ఏప్రిల్ 23న) ఉదయం 10-00 గంటలకు కలెక్టరేట్ లోని రెండవ అంతస్తు రూమ్ నెంబర్ 30 లో ఉన్న జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జయంతి వేడుకలలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, వివిధ కులస్థులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, అధికారులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఉట్నూరులో 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' ప్రారంభం

### -ఉట్నూరులో బస చేయనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆదిలాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం గొండుగూడలో 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' ను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఉదయం 6 గంటలకు ప్రారంభించనున్నారు. మంత్రి నేడు ఉట్నూరులో బస చేయనున్నారు. గతంలో కుమ్మరికుంట పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఉట్నూర్ ప్రాంతానికి చెందిన సుమారు 650 మంది ఆదివాసీలు హైదరాబాద్ నగరంలోని చార్మినార్, గోల్కొండ కోట, తారామతి బరాదరి, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రదేశాలను సందర్శించనున్నారు. ఏప్రిల్ 22 నుంచి 26 వరకు మూడు విడతలుగా యాత్ర నిర్వహించి, ఒక్కో బ్యాచ్‌కు 200--250 మందిని తరలించనున్నారు. ఐదు ప్రత్యేక ఏసీ బస్సులు సిద్ధం చేశారు. తారామతి బరాదరిలో బస, భోజన వసతులు ఏర్పాటు చేశారు. రివర్స్ టూరిజం ద్వారా ఆదివాసీ సంస్కృతి-నగర నాగరికత మధ్య వారధి నిర్మాణమే కార్యక్రమం లక్ష్యం.

## వేసవి క్రీడా శిబిరాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

### డి వి ఎస్ ఓ వెంకటేష్

నారాయణపేట ఏప్రిల్ 22(లోకల్ గైడ్ :జిల్లాలోని గ్రామీణ ప్రాంతము లలో వేసవి క్రీడా శిక్షణా శిభిరాలను నిర్వహించుటకు వ్యాయామెపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్న ట్లు డి వై ఎస్ ఓ వెంకటేష్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదే శానుసారము ,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ( శాట్స్), జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీ ణా ప్రాంతములో ఈ నెల 24నుండి జూన్ 7వరకు వేసవిలో నిర్వహించే ( వివిధ క్రీడాంశాలకు ) క్రీడాశిక్షణా శిభిరాలు నిర్వహించదలచిన వ్యాయామెపాధ్యాయులు ( పి.డి లేదా పి.ఇ.టి) లేక సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు కోరడమైనదనీ తెలిపారు. సీనియర్ క్రీడా కారులైతే కనీసం జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఉండాలి. తమ దరఖాస్తుతో పాటు సంబంధిత క్రీడలలో తాము సాధించిన దృవప త్రములను జతపరుచ వలెననీ సూచించారు. స్థాని కంగా ఉండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోనవలెననీ తెలిపారు.దరఖాస్తును జిల్లా యువజన మరియు క్రీడాల కార్యాలయ ము మినీ స్టేడియం నారాయణపేట జిల్లా నందు వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా ఈ నెల23 తేదీలోగా అందేలా పంపవలెనని తెలిపారు. గ్రామీణ, కొత్త సెంటర్లకు ప్రాముఖ్యత ఇవ్వబడుననీ తెలిపారు.

## విషాద కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ




ఖమ్మం : లోకల్ గైడ్ : నగరంలో పలువురు ఆత్మీయుల మృతి పట్ల తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం పాత అగ్రహారంలో ఆళ్ళ వెంకటరెడ్డి, బోనకల్ రోడ్డులో హెడ్ కానిస్టేబుల్ పోలగాని శ్రీనివాసరావు, శ్రీరామ్ హిల్స్‌లో కార్పొరేటర్ కమర్తపు మురళి తల్లి బతుకమ్మ కుటుంబాలను ఆయన పరామర్శించారు. వారి చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం గాదె వాసుదేవరెడ్డి దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించారు.

# వేగవంతంగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి....

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

### ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సీతారామ ద్వారా గోదావరి సాగునీరు సరఫరా

### యాతాలకుంట టన్నెల్ పనులను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లలతో కలిసి పరిశీలించి, అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల



ఖమ్మం/సత్తుపల్లి, ఏప్రిల్ 22:లోకల్ గైడ్ :సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాల జిల్లా కలెక్టర్ లు అనుదీప్ దురిశెట్టి, అంకిత్ లతో కలిసి మంత్రి తుమ్మల విస్తృతంగా పర్యటించారు. సత్తుపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు అశ్వారావుపేట ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామన్నారు. సత్తుపల్లి మండలంలోని యాతలకుంట టర్మినల్‌కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనుల్లో చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. గోదావరి లో వరదలు వచ్చేలోపు టర్మినల్ ఎగువ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు 5 నుంచి 10 వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మే నెలాఖరులోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ల పనులను పూర్తి చేయాలని, వర్షాకాలానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆరు స్ట్రక్చర్ల నిర్మాణాన్ని అందువబాటులోకి తీసురావాలని సూచించారు. సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. మొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు.ఇంకా మిగిలిన భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్టు కేసులు లేదా భూసంబంధిత సమస్యల కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. చిన్న, చిన్న భూ సమస్యల కారణంగా పనులు నిలిచిపోవడం సమంజసం కాదని, రైతులతో చర్చించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను సమయానికి తెలియజేయకుండా పనులు నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.భూసేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.యాతాలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకుని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి రాత్రింబవళ్లు పని చేసి ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాజీవ్ కాలువ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ జలాలు అందకపోయినా వైరా ఆయకట్టు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు గోదావరి జలాలను మళ్లించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా వేంసూరు, దమ్మపేట మండలాలకు కూడా నీరు అందించే అవకాశముందని అన్నారు .నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించ వచ్చని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువ వ్యవస్థ పూర్తవుతుందని, మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్‌లను వినియోగించి గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లోని 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.పాలేరు ప్రాంతానికి గోదావరి జలాలు చేరాలంటే జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాల్లోని మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందించడమే కాకుండా మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేసి పినపాక నియోజక వర్గంలో 16,500 ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు.సీతారామ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తేనే ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి ఉభయ జిల్లాలను సస్యశ్యామలంగా మార్చగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎసీపీ వసుంధర యాదవ్, మట్టా దయానంద్, ప్రజా ప్రతినిధులు, ఉభయ జిల్లాల ఇంజనీరింగ్, ఇరిగేషన్, పోలీస్, ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం తాగునీరు సరఫరా చేయాలి
# ఈ వేసవిలో ఎక్కడా ఇబ్బంది రానీయవద్దు

తాగునీరు సరఫరా, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, నీటి పారుదల శాఖ అధికారులు, పబ్లిక్ హెల్త్ అధికారులతో ఐడీఓసీలో సమీక్ష



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ :తెలంగాణ:జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో, అన్ని గ్రామాల్లో తాగునీరు నిత్యం సరఫరా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేసవికాలం నేపథ్యంలో జిల్లాలో తాగునీరు సరఫరాపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ పబ్లిక్ హెల్త్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీలు, అన్ని మండలాల వారీగా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా లక్ష్యం.. ఎంత సరఫరా అవుతుంది.. స్థానికంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, మిషన్ భగీరథ ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీరు సరఫరా కోసం ఇంకా ఏమి కావాలో ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీ, గ్రామాల్లో తాగునీరు సరఫరా, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి నేపథ్యంలో రానున్న 45 రోజులు చాలా కీలకమని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా లక్ష్యం మేరకు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.మున్సిపాలిటీలోని ప్రతి వార్డు, విలీన ప్రాంతాలు, అన్ని మండలాల్లోని గ్రామాలు, చివరి ప్రాంతాలకు నీరు సరఫరాలో ఎక్కడా ఇబ్బంది రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు.నీటి టాంక్ లు, పైప్ లైన్ లలో లీకేజీ లేకుండా చూడాలని, ఇన్ టెక్ వెల్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లలో మోటార్లు ఎప్పుడూ నడిచేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్ట్ లో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. నీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు వస్తే స్థానికంగా ఉన్న వనరులను వినియోగించాలని తెలిపారు. నీటిని రోజూ క్లోరినేషన్ చేయించాలని, ప్రతి పది రోజులకు ఒకసారి నీటి టాంక్ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. అమృత్ పథకం కింద జిల్లాలో మొదలు పెట్టిన ఓ హెచ్ ఎస్ ఆర్ ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. గడువులోగా పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికార యంత్రం దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ అమరేందర్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు



## కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలి

క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్

వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు.కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అటవీ శాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ గా గమనించగలరని విజ్ఞప్తి



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:కమిషనర్, గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్, తెలంగాణ జిల్లాలో 2026-27 విద్యా సశీవత్సరమునకు గాను "బెల్ట్ అవేలబుల్ స్కూల్" నందు గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశము నిమిత్తము నూతనముగా (11) సీట్లు కేటాయించనైనది. 3 వ తరగతిలో లంబాడ బాలురకు (3) బాలికలకు (1) మరియు ఎరుకల బాలురకు (1), 5 వ తరగతిలో లంబాడ బాలురకు (1) బాలికలకు (1), మరియు ఎరుకల బాలురకు (1), 8 వ తరగతిలో లంబాడ బాలురకు (1) బాలికలకు (1) మరియు ఎరుకల బాలికలకు (1) చొప్పున సీట్లు కేటాయించనైనది. అభ్యర్థులు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందినవారై ఉండి వారి యొక్క తల్లి తండ్రుల వార్షిక ఆదాయము రూ. 2,00,000/- (రెండు లక్షలు) అర్బన్ ఏరియాలో మరియు రూ. 1,50,000/- (ఒక లక్ష యాబై వేలు) రూరల్ ఏరియాలో ఉండి షెడ్యూల్డ్ తెగల (యస్ టి) కుటుంబాలకు చెందిన అవ, 5 వ తరగతి మరియు 8 వ తరగతి నందు ప్రవేశము కొరకు విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.దరఖాస్తులు తేది 22-04-2026 నుంచి 29-04-2026 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖా కరీంనగర్ కార్యాలయములో ఇవ్వబడును. పూర్తి చేసిన దరఖాస్తులు తగు ధ్రువికరణ పత్రములతో (ఆదాయము, కులము, పుట్టిన తేది) మిసేవా నుండి మరియు స్టడి సర్టిఫికేట్ (సంబశీదిత పాటశాల నుండి) ఆధార్ కార్డ్ మరియు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు(2), తేది. 07-05-2026 సాయంత్రము 5 గంటలలోపు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖా కరీంనగర్ కార్యాలయములో సమర్పించవలెను. తరువాత వచ్చిన దరఖాస్తులు స్వికరించబడవు.తేది. 14-05-2026 రోజున విద్యార్థిని, విద్యార్థులకు లాటరి పద్ధతి ద్వారా ఎంపిక చేయబడును. ఒక కుటుంబము నుండి ఒకరికి మాత్రమే ప్రవేశము ఉంటుంది మిగిలిన వివరములకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయములో ఫోన్ నశీ. 95026 64044 / 99599 14511 నందు సంప్రదించగలరు. జిల్లా కలెక్టరు,రాజన్న సిరిసిల్ల

## నిర్దేశిత సమయంలో అనుమతులు జారీ చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:జిల్లాలో త్వరగా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టీజీఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నిర్వహించి పరిశ్రమల స్థాపన, టీజీ ఐపాస్, టీ- ప్రైడ్ పై సంబంధిత శాఖల అధికా రులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లాలో టీజీ ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. టీ ప్రైడ్ కింద 27 దరఖాస్తులు రాగా, అనుమతులు జారీ అయ్యాయి. టీజీ ఐ పాస్ కింద 49 దరఖాస్తులు రాగా, ఇప్పటిదాకా 31 అనుమతులు జారీ చేయగా, మిగతావి వివిధ శాఖల అనుమతులు రావాల్సి ఉంది. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను నిబంధనల మేరకు సకాలంలో అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను సమీక్షించారు.నూతన పరిశ్రమలకు నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయాలని, దీంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీ డాక్టర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల యూనిట్ ఏకగ్రీవం



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజీడీఏ) రాజన్న సిరిసిల్ల జిల్లా యూనిట్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది.రాజన్న సిరిసిల్ల జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ నాగార్జున చక్రవర్తి ప్రొఫెసర్ హెచ్ ఓ డీ అనస్థీషియా ప్రభుత్వ మెడికల్ కాలేజీ సిరిసిల్ల, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కే సంతోష్ చారి పిల్లల వైద్య నిపుణులు ఏరియా ఆసుపత్రి వేములవాడ, కోశాధికారిగా డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ సిరిసిల్ల, జనరల్ కౌన్సిల్ మెంబర్స్ గా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ దంత వైద్య నిపుణులు,డాక్టర్ జై కాశీనాథ్ డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ జీజీహెచ్ సిరిసిల్ల, డాక్టర్ ఎస్ దీప్తి ఏరియా ఆసుపత్రి వేములవాడ, వైస్ ప్రెసిడెంట్లుగా డాక్టర్ ఏ సాధన ఆర్థోపెడిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సిరిసిల్ల, డాక్టర్ జే నాగన్న ప్రొఫెసర్ హెచ్ఓడీ జనరల్ మెడిసిన్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సిరిసిల్ల,డాక్టర్ ఈ బాబు సీట్స్ స్పెషలిస్ట్ సీ హెచ్ సీ ఎల్లారెడ్డిపేట, జాయింట్ సెక్రెటరీ లు గాడాక్టర్ కే అరుణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ పాథాలజీ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సిరిసిల్ల,డాక్టర్ పి పరమేష్ ప్రొఫెసర్ పీడియాట్రిక్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, డాక్టర్ పి తిరుపతి సీఏఎస్ స్పెషలిస్ట్ ఏరియా ఆసుపత్రి వేములవాడ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా డాక్టర్ జె మనీష్, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ జిందం రేఖ, డాక్టర్ ధనరాజు, డాక్టర్ పి క్రాంతి కుమార్, డాక్టర్ డాక్టర్ వి దివ్య హనుమాజీపేట మెడికల్ ఆఫీసర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ రావు మోహన్ రావు తెలిపారు. వీరందరికీ వైద్యులందరూ శుభాకాంక్షలు తెలియజేసినారు

# ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాల పంపిణీ

హనుమకొండ శరత్ కంటి హాస్పిటల్



హనుమకొండ టౌన్,ఏప్రిల్22(లోకల్ గైడ్ న్యూస్):వేసవికాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హనుమకొండ శరత్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది విధి నిర్వహణలో ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి, హనుమకొండ శరత్ కంటి హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హనుమకొండ అశోక జంక్షన్ వద్ద గ్రీన్ మ్యాట్ ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పోలీసులు

హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి.....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్22(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం అశోకా జంక్షన్ సిగ్నల్ వద్ద వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వినూత్న చర్యలు చేపట్టారు. సిగ్నల్ వద్ద వేచి ఉండే పాద వాహనదారులకు, పాదచారులు, ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధులకు ఎండ తాపం నుంచి ఉపశమనం కలిగించేందుకు గ్రీన్ మ్యాట్ను ఏర్పాటు చేసినట్లుగా హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గొర్రెలు మృతి. నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి --సిపిఎం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 22 .(లోకల్ గైడ్). అద్దంకి బైపాస్ లో డీసీఎం ఆక్సిడెంట్ ద్వారా పది గొర్రెలు మృతి చెందగా ఇంకో ఐదు గాయాలపాలు అయినవి జీవనాధారం కోల్పోయిన గొర్రెల కాపరి మన్నె కోటిలింగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం అద్దంకి బైపాస్ లో పెద్ద బండ నుండి గొర్రెల మేపుకుంటూ బైపాస్ దాటుతుండగా హైదరాబాదు నుండి మిర్యాలగూడ వెళ్తున్న డీసీఎం అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న గొర్రెలను యాక్సిడెంట్ చేయడం జరిగింది.బుధవారం మరణించిన ఆ గొర్రెలను పరిశీలించి గొర్రెల కాపరి మన్నె కోటిలింగాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది.ఆ ప్రమాదంలో పది గొర్రెలు మృతి చెందాయని మరోవైపు గాయాలు అయినాయని మొత్తం సుమారు మూడు లక్షలు విలువ కలిగిన గొర్రెలు కోల్పోయాడని అన్నారు.అద్దంకి బైపాస్ లో రోడ్ సేఫ్టీ సిగ్నల్స్ లేకపోవడం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు భద్రత అధికారులు అద్దంకి బైపాస్ పై రేడియం లైట్స్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, ఎఫ్సిఐ పెద్ద బండ నుండి వ్యవసాయ పొలాల వైపు పోయే దారి దగ్గర అండర్ ప్రోస్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా సత్తయ్య డిమాండ్ చేశారు.ఆర్థికంగా నష్టపోయిన మన్నె కోటిలింగం కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.పెద్ద బండ ప్రాంత టిఆర్ఎస్ నాయకులు ముక్కముల వెంకన్న, సిపిఎం నాయకులు మన్నె శంకరయ్య, రైతులు, గొర్రెల కాపరులు ముక్కముల లింగయ్య, జక్కల కృష్ణ, దొడ్డోని శ్రావణ్ గోగుల మల్లయ్య కర్నాటి లక్ష్మీనారాయణ నల్లబోతు రవి తదితరులు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా

ఖమ్మం నిలిచేలా చర్యలు... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావులి

విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్

రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, (లోకల్ గైడ్). విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్ తో, శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.బుధవారం ఖమ్మం నగర కార్పొరేషన్ ఆర్టీఓ కార్యాలయం వద్ద కోటి 46 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీఓ ఆఫీస్ నుంచి బైపాస్ రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు, విజయనగర కాలనీలో 50.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, 24 గంటల తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. శాంతియుత వాతావరణంతో పాటు పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి దేవుడు తగిన శక్తి ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో ఖమ్మంకు రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ తుమ్మల అంటేనే అభివృద్ధి అని, ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు.నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు జరుగుతున్నాయని, వెలుగు మట్ల ప్రాంతంలో ప్రజలకు మెరుగైన పర్యావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నేడు రూ.50.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మంత్రి మార్గదర్శకత్వంలో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నార

# శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా
# ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్

రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





ఖమ్మం, ఏప్రిల్ 22:లోకల్ గైడ్ :విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్ తో, శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.బుధవారం ఖమ్మం నగర కార్పొరేషన్ ఆర్టీఓ కార్యాలయం వద్ద కోటి 46 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీఓ ఆఫీస్ నుంచి బైపాస్ రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు, విజయనగర కాలనీలో 50.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, 24 గంటల తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. శాంతియుత వాతావరణంతో పాటు పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి దేవుడు తగిన శక్తి ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో ఖమ్మంకు రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ తుమ్మల అంటేనే అభివృద్ధి అని, ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు.నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు జరుగుతున్నాయని, వెలుగు మట్ల ప్రాంతంలో ప్రజలకు మెరుగైన పర్యావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నేడు రూ.50.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మంత్రి మార్గదర్శకత్వంలో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మెదడు, శారీరక అభివృద్ధికి ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సాహించాలి

-నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22. (లోకల్ గైడ్). అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ఆరు నెలల నుండి రెండు సంవత్సరాలలోపు చిన్నారుల మెదడుతోపాటు శారీరక అభివృద్ధికి అరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సాహించాలని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. బుధవారం నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు స్థాయి పోషణ పక్షం కార్యక్రమాన్ని కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో మార్పులను గమనిస్తూ ఉండాలని అన్నారు. పుట్టిన నాటి నుండి మూడు సంవత్సరాల పిల్లలో మెదడు అభివృద్ధి, మూడు నుండి ఆరు సంవత్సరాల చిన్నారులకు ఆటల ద్వార విద్య చెప్పించాలన్నారు. చిన్నారుల్లో మాట, కదలికలు, స్పందన వారి వయస్సు ప్రకారం గమనిస్తూ వారిలో వాటిని అభివృద్ధి చేయాలని సూచించారు. ఆరు నెలల వయసులో చిన్నారులు చిరునవ్వుతో తిరగడం, సంవత్సరంలోపు పిల్లలు నడవడానికి ప్రయత్నం చేయడం, రెండు సంవత్సరాలలో వాళ్ళు చిన్న చిన్న మాటలు మాట్లాడటం వంటివి ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. ఈ లక్షణాలు లేకపోతే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. తల్లిదండ్రులకు పిల్లలతో ఎక్కువగా మాట్లాడడం, ఆటలు ఆడించడాం, ప్రేమగా చూసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టీవీ, మొబైల్ ఎక్కువగా చూపించకుండా ఆటలు వాడేలా అక్షరాలు గుర్తుపట్టేలా వారికి నేర్పించేలా చూడాలన్నారు. చిన్నారులకు మొబైల్ వినియోగం తక్కువగా ఉంచాలని సూచించారు. చిన్నారుల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ కోర్డినేటర్ సతీష్, సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, సరస్వతి, మంజూల, పద్మ, వినోదకుమారి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిసిఒ.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (లోకల్ గైడ్) జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను , నూతన జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్రీనివాసరావు, కలెక్టరేట్లోని తన చాంబర్లో బుధవారం సాయంత్రం పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిసిఓ కు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

## తొగుటలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం -- ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్), ఏప్రిల్ 22: తోగుట మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. బుధవారం తొగుట లింగాపూర్, జప్తి లింగారెడ్డి పల్లి, ఎల్ బంజరపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం ద్వారా రైతులకు మరింత లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతుల పంటలకు సరైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం తొగుట మండలం పెద్ద మాసంపల్లి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు దేవరయ వసంత, కృష్ణయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, సీనియర్ నాయకులు కూచి మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్: కండక్టర్ లేని బస్సులు.. పురుషులకు 'ఫ్రీ'

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (లోకల్ గైడ్)ఆర్టీసీ కార్మికుల సమ్మెతో ప్రయాణికులు ఇబ్బంది పడకుండా నిర్మల్, భైంసా డిపోల అధికారులు ప్రైవేట్ బస్సులను నడుపుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధాన మార్గాల్లో ఈ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. అయితే, కండక్టర్లు లేకపోవడంతో పురుషులకు కూడా ఉచిత ప్రయాణ వెసులుబాటు లభిస్తోంది. మహిళలకు ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద ఉచితం కాగా, ప్రస్తుతం పురుషులు కూడా పైసా ఖర్చు లేకుండా గమ్య స్థానాలకు చేరుకుంటున్నారు

## పి ఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే దిష్టి బోమ్మ దాహనం.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే క్షమాపణలు చెప్పాలని బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ చౌరస్తాలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దానం చేశారు. బిజెపి అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మల్లారెడ్డి మాట్లాడుతూ... మల్లిఖార్జున ఖర్గే గతంలో కూడా హిందు మనోభావాలు దెబ్బతీసేటట్టు మాట్లాడారని, ఈసారి ప్రధాని నరేంద్ర మోడీని పై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్బుద్ధికి నిదర్శనమన్నారు. పి ఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఖర్గే పై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం. కొమురయ్య, సెక్రెటరీ విజయ్, కిరణ్ చారి, జి.రాజు, వెంకట్ రెడ్డి, శశికాంత్ శర్మ, విజయ్, స్వామి, అమర్నాథ్ రెడ్డి, ముఖేష్, శ్రీను, సంతోష్, బాలకృష్ణ, వెంకటేష్, రవీందర్ రెడ్డి, పి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతుల అవస్థలు - కల్లాలో రైతు పడికాపులు

-హమాలీ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి - సీపీఐ(ఎం)



కారేపల్లి( లోకల్ గైడ్ ): మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు అన్నారు. బుధవారం కారేపల్లి మండలం మాదారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం), రైతు సంఘం నాయకులు సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు హమాలీలకు చెల్లిస్తున్న రేట్లు, కాంటాలు, లారీల కొరతపై ఆరా తీశారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకుల మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 10 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసినా ప్రభుత్వం కేవలం మారుమూల ఉన్న మాధారం ఒక కొనుగోలు కేంద్రాన్ని మాత్రమే ఏర్పాటు చేసిందన్నారు. రేలకాయలపల్లి, చీమలపాడు, తొడితలగూడెం, పోలంపల్లి, కమలాపురం రైతులు మాధారం కేంద్రాన్ని వచ్చి మొక్కజొన్న అమ్మకాలు సాగించటం అవస్థలతో కూడుకున్నదన్నారు. దీంతో ప్రయివేటు వ్యాపారస్తులకు అరకొర ధరకు అమ్ముకుంటూ ఆర్ధికంగా తీవ్రనష్టపోతున్నారన్నారు. మొక్కజొన్న దిగుబడి 50 క్వింటాళ్లు ఉండగా కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. గిరిజనేత ప్రాంతాలలో యధేచ్ఛగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే గిరిజన ప్రాంతమైన కారేపల్లి మండలంలో కేవలం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయటం వివక్షతకు నిదర్శనమన్నారు. మారుమూల గ్రామాల నుండి మాదారం కేంద్రాన్ని మొక్కజొన్న తీసుకరావటం ఖర్చుతో కూడుకున్నదన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో హమాలీ ఖర్చు రైతులే భరించాల్సి వస్తుందన్నారు. హమాలీ ఖర్చు ప్రభుత్వమే భరించాలన్నారు. లారీ మాముళ్ల పేరుతోబస్తాకు రూ.5 ఇవ్వాలని లారీ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారన్నారు. లారీ దిగుమతికి వారం రోజులు పడుతుందని వెయిటింగ్ ఖర్చుల కోసం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. గోదాంల వద్ద కూడా వసూళ్ల పర్వం సాగుతుందని ఇది అంతా రైతులే భరించాల్సిన పరిస్ధితి ఉందన్నారు. ఖర్చులు అన్ని చూచుకుంటే ప్రయివేటే నయమంటూ రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. రైతుకు ఎలాంటి ఖర్చులు లేకుండా మొక్కజొన్న ధాన్యంను ప్రభుత్వం తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో జరిపే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని రైతులను కోరారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మొక్కజొన్న రైతుల ఇబ్బంది, అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రాధాన్యత గురించి కొనుగోలు కేంద్ర వద్ద నుండి రైతుల సమక్షంలో సీపీఐ(ఎం) నాయకులు ఫోన్ ద్వారా వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం నడుస్తున్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది జరగకుండా చూడాలని సీఈవో బొల్లు హనుమంతరావు కు సూచించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావ, నాయకులకు తుమోజు రామ్మూర్తి, పాపినేని నాగేశ్వరరావు, పొట్లకాయల రమేష్, జడల నాగేశ్వరరావు, రజిని, కిలారి అప్పారావు, బానోత్ సీతారాములు, ధర్మసోత్ అశోర్ తదితరులు పాల్గొన్నారు.

## అకునూరులో 'మన పోలీస్--మన ఊరు' కార్యక్రమం -- సీపీ రష్మీ పెరుమాల్ పర్యటన, అవగాహన కార్యక్రమాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఏప్రిల్ 22: చేర్యాల మండలం అకునూరు గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రజలకు పోలీసులు దగ్గరవుతూ సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'మన పోలీస్--మన ఊరు' కార్యక్రమంలో భాగంగా, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పేరుమాళ్ అకునూరు గ్రామాన్ని సందర్శించారు.గ్రామానికి చేరుకున్న సీపీకి మహిళలు కోలాటాలతో, కళాకారులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 'సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన 16 సీసీటీవీ కెమెరాలు, పాఠశాలలో ఏర్పాటు చేసిన 4 కెమెరాలను ఆమె ప్రారంభించారు.అనంతరం స్థానిక శివాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేసిన సీపీ, ట్రాఫిక్ నిబంధనలు మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకతపై నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులకు డిక్షనరీలు, గ్రామస్థులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. పోలీస్ బృందం, గ్రామ యువత మధ్య వాలీబాల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు.ఒగ్గు కళాకారులు ట్రాఫిక్ నియమాలపై కథారూపంలో అవగాహన కల్పించగా, పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై పాటల ద్వారా సందేశం అందించింది. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, "పోలీసులు ప్రజలకు దూరంగా ఉన్నవారు కాదు, మన కుటుంబ సభ్యుల్లా భావించాలి. గ్రామాల్లో సమస్యలు వచ్చినప్పుడు నిస్సంకోచంగా పోలీసులను సంప్రదించాలి" అన్నారు. డ్రగ్స్, మద్యం అలవాట్లు, కుటుంబ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను గ్రామస్తులతో కలిసి పరిష్కరిస్తామని తెలిపారు. యువత తప్పుదారి పడకుండా గ్రామ పెద్దలు కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని విజ్ఞప్తి చేశారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి సారించి, వారిని ఉన్నత లక్ష్యాలకు దారి చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, ఏసీపీ సదానందం, సీఐ రమేష్, చేర్యాల ఎస్ఐ అపూర్వ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతులకు, మహిళలకు సమున్నత స్థానం

--- పార్లమెంట్ సభ్యులు మల్లు రవి .

సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం :

--- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ..

రైతులు ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి :

----- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి .



వనపర్తి లోకల్ గైడ్ ఎప్రిల్ 22 :(అంబటిస్వామి ప్రతినిధి). ప్రజా ప్రభుత్వం రైతులకు, మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తోందని, సన్నారకం వరి ధాన్యానికి బోనస్ కల్పించి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు . బుధవారం పార్లమెంటు సభ్యులు మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి పెద్దమందడి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వీరు ఐకెపి ఆధ్వర్యంలో పెద్దమందడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వెల్టూరు గ్రామంలో ఏర్పాటుచేసిన రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వడ్ల సంచిని తూకంపై పెట్టి కాంటా చేసి కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు, మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తోందని, సన్నారకం వరి ధాన్యానికి బోనస్ కల్పించి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు . వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. వరి ధాన్యం అమ్మకానికి వచ్చిన రైతులకు తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. రైతులకు వారం రోజుల్లో నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఇచ్చి రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందని తెలిపారు. రైతులు ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. --- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ... వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన పలువురు లబ్ధిదారులకు ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందజేశారు. ఇల్లు లేని నిరుపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, మాజీ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాధ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు పల్లి గ్రామంలోని విద్యార్థిని, విద్యార్థులను తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి.

పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు రాగి రవీందర్, గ్రామ సర్పంచ్ .పోతే పాక వినోద్ కుమార్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 22 .(లోకల్ గైడ్).నల్లగొండ మండలం వేలుగు పల్లి గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరిని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు రాగి రవీందర్ కోరారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పోతపాక వినోద్ కుమార్ పాల్గొని గ్రామంలోని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో పంపివ్వకుండా ,మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు .ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ హెచ్ఎం ఏ ప్రమీల , జెడ్పిహెచ్ఎస్ ముషంపల్లి , వెలుగుపల్లి ఉపాధ్యాయులు పర్వీన్, పద్మజ, జ్యోతి రాణి, రాంబాబు పాల్గొనడం జరిగింది.

## రైతు సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్



నారాయణపేట ఏప్రిల్ 22( లోకల్ గైడ్ )::రైతు సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం అని మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు.బుధవారంమాగనూరు మండలంలో నీ "బైరంపల్లి" గ్రామంలో మంత్రి శ్రీహరి ఆదేశాల మేరకు ఈ సంవత్సరము కొత్తగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.ప్రధానంగా ఆరుగాలం కష్టించి పండించిన పంట కు గిట్టుబాటు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు.అలాగే బోనస్ కింద క్వింటాల్ కి 5 వందలు చెల్లిస్తుందన్నారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ అంపన్న, ఉప సర్పంచ్ సుప్రియ , వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు గ్రామ పెద్దలు మరియు మహిళా సంఘం అధ్యక్షురాలు మహిళలు అంగన్వాడి టీచర్ పంచాయతీ సెక్రెటరీ రాములు, ఐకెపి సిబ్బంది కురుమయ్య , వి ఓ ఏ పురుషోత్తం రైతులు పాల్గొన్నారు.గ్రామానికి నూతన వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు చేసినం దుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యువత స్వయం ఉపాధి మరియు వ్యాపార రంగంలో రాణించాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

చేగురులో టీ టైం ప్రారంభోత్సవం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



(లోకల్ గైడ్ షాద్ నగర్) నందిగామ మండలం చేగూరు గ్రామంలో కన్హా ఆశ్రమం రోడ్డులో నుతంగా అన్నారం మహేష్ గౌడ్ ఏర్పాటుచేసిన టీ టైం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా,స్వయం ఉపాధి మరియు వ్యాపార రంగాలలో రాణించి,ఇతరులకు ఉపాధి కల్పించాలని యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియ జేస్తు అభినందించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చేగూర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ మామిళ్ల విట్టల్,నాయకులు సములయ్య, మల్లేష్ గౌడ్,రవి,గుండాల శ్రీను,భాస్కర్ గౌడ్,అశోక్,రమేష్, అన్నారం నర్సిమా గౌడ్,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మెరుగు రాములు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన గంగన్నగూడ మాజీ సర్పంచ్ మెరుగు రాములు కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మెరుగు రాములు సేవలను స్మరించుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలీ

ఆర్టీసీ కార్మికుల సమ్మె కు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం

ఎం పవన్ చౌహాన్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు



(లోకల్ గైడ్ షాద్ నగర్)నేటితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె న్యాయబద్ధమైనదని ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని,ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నాం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,చేసి ఉద్యోగ భద్రత, వేతన సవరణ, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమ అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంలో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, కరోనా కాలంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. కార్మికుల సమ్మెను అణిచివేయడానికి ప్రయత్నించడం కాకుండా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు.విద్యార్థి సంఘాలు ఎల్లప్పుడూ కార్మిక వర్గాల పక్షాన నిలుస్తుందని, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన పోరాటానికి పూర్తి మద్దతు కొనసాగిస్తామని స్పష్టం గా తెలిజేస్తున్నాం

## హెల్మెట్ ప్రాముఖ్యతపై మీడియా సభ్యులకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్


ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో మీడియా మిత్రులు ముందుండాలి .

జిల్లా ఎస్పి  శరత్ చంద్ర పవార్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 22 .(లోకల్ గైడ్)జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మీడియా సభ్యులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తమ ప్రాణ భద్రత కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని అన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయాలు మరియు ప్రాణ నష్టం తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.మీడియా సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో మీడియా మిత్రులు ముందుండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. హెల్మెట్ వినియోగం గురించి ప్రజలకు సరైన సమాచారం చేరవేసి, ప్రతి ఒక్కరికి హెల్మెట్ ధరించే అలవాటు ఏర్పడేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం, శాంతలక్ష్మి ఫౌండషన్ కంబాలపల్లి ఉపేందర్, మన్నెం యాదగిరి ల సహకారంతో రోడ్డు భద్రతను ప్రోత్సహించే భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా మీడియా సభ్యులకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో మరింత చైతన్యం పెంపొందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ  శివరాం రెడ్డి,ఎస్బి సీఐ రాము,వన్టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య,ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ కరుణాకర్,ఇతర పోలీస్ అధికారులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి జయంతి వేడుకలు
# రేపు దుద్దెడలో నిర్వహణ


జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, సిద్దిపేట జిల్లా

పత్రికా ప్రకటన

Date:22.04.2026

ఇందుమూలముగా, తెలియజేయునది ఏమనగ, తేదీ: 23.04.2026 నాడు భగీరథ మహర్షి జయంతి ఉన్నందున, జయంతి వేడుకలను ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్, దుద్దెడ లోగల జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధి శాఖ, కార్యాలయం లో ఉదయం 10:30 గంటలకు నిర్వహించబడును, కావున సదరు జిల్లాలో గల సగర ఉప్పర మరియు వివిధ కుల సంఘాల ప్రతినిధులు ఇట్టి జయంతి వేడుకలకు హాజరు అవగలరు.

జిల్లా కలెక్టర్ గారి తరపున,

సయ్యద్ రఫీక్,
జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి,
సిద్దిపేట.

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఏప్రిల్22: సిద్దిపేట జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఏప్రిల్ 23న నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం దుద్దెడలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్‌లో గల శాఖ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు జరుగనుంది.జిల్లాలోని సగర ఉప్పర మరియు ఇతర వివిధ కుల సంఘాల ప్రతినిధులు ఈ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ తరపున నిర్వహించబడుతుందని వెల్లడించారు.

## వైఎస్ జగన్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ
## ఇరువురి మధ్య ఆత్మీయ సమావేశం
## జగన్ కు ఫోటో ఫ్రేమ్ అందించిన చిర్రా రవీందర్ యాదవ్

బాగుందని కితాబిచ్చిన వైఎస్ జగన్

వచ్చే ఎన్నికల్లో భారాస నుంచి టికెట్ ఆశిస్తున్న చిర్రా

ఈ సందర్భంగా పోటీకి సిద్ధంగా ఉండాలని వైఎస్ జగన్ సూచన

భారాస పార్టీ కార్యక్రమాల నిర్వాహణ తీరుపై చిర్రా రవీందర్ కు ప్రశంసలు

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు మార్పును కోరుకుంటున్నారు -చిర్రా రవీందర్ యాదవ్

తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్ దే అధికారం -చిర్రా రవీందర్ యాదవ్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందులలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కూడిన చిత్రపటాన్ని అందించారు. ఫోటో ఫ్రేమ్ ను చూసి చాలా బాగుందని కితాబిచ్చారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహిస్తున్న భారాస పార్టీ కార్యక్రమాల తీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. అలాగే తన సొంత ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విధానం బాగుందని ప్రశంసలు కురిపించారు. మరోవైపు చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నుంచి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఆశిస్తుండటంతో.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తన మద్దతు ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారని తెలిపారు. పోటీకి సిద్ధంగా ఉండాలని వైఎస్ జగన్ తెలిపారని పేర్కొన్నారు. ఇరువురి మధ్య కొద్ది సేపు ఆత్మయ సమావేశం కొనసాగగా, పలు కీలక అంశాలు చర్చించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో వైఎస్ జగన్ అధికారంలోకి రానున్నట్లుగా పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో విప్లవాత్మక మార్పులు జరగనున్నట్లుగా వెల్లడించారు.

## గోపులాపూర్ ఉత్సవాల్లో హరీష్ రావు పాల్గొనడం..
## సిద్దిపేటలో పలు కుటుంబాలను పరామర్శించారు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఏప్రిల్ 22:మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు నారాయణరావుపేట మండలం గోపులాపూర్ ఎదుల్లావాడలో జరిగిన పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి అమ్మవారి పండుగ సందర్భంగా కూడా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధిపై మాట్లాడుతూ, ఒకప్పుడు తాగునీటి సమస్యలు ఉన్న ఈ గ్రామం ఇప్పుడు పచ్చని పొలాల మధ్య అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. చెక్‌డ్యామ్ నిర్మాణం ద్వారా గోదావరి నీటిని అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు దేనని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్పందిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు.అనంతరం సిద్దిపేట పట్టణంలో 32వ వార్డ్ కౌన్సిలర్ బంధారం రాజు వారి అన్న ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పట్టణ విద్యార్థి విభాగం నాయకుడు పెర్క మధు తల్లి మరణం పట్ల కూడా వారి కుటుంబాన్ని సందర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.



## సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సత్వరమే నివేదికలను సమర్పించండి -జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్య లపై సత్వరమే నివేదికలను సమర్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రజా పాలన -ప్రగతి ప్రణాలిక కింద సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా, అన్ని ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మరమ్మతుల కోసం అన్ని సంస్థలు తనిఖీలు నిర్వహించి, హాస్టళ్లలోని భవనాలు, పారిశుధ్యం, నీటి సరఫరా, విద్యుత్ పరికరాలు, వంటగది, టాయిలెట్ బ్లాక్‌లు,






స్నానాల గదులు ఇతర ప్రాథమిక సౌకర్యాల, మరమ్మతుల అవసరాలపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ భవనాల విషయంలో, అవసరమైన అంచనాలను సిద్ధం చేసి ఆమోదం కోసం సమర్పించడం జరుగుతోందన్నారు. ఈ పనులను వేసవి సెలవుల సమయంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ భవనాల విషయంలో అవసరమైన మరమ్మతు పనులను చేపట్టేందుకు భవన యజమానులతో సమన్వయం చేసుకోవాలని సూచనలు చేశారు. విద్యార్థులకు విద్యా కార్యకలాపాలకు కనీస అసౌకర్యాలలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు, అన్ని మరమ్మతు పనులను వేసవి సెలవుల్లోనే పూర్తి చేయడానికి ప్రణాళిక చేయాలన్నారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చిన్నపాటి మరమ్మతులు అనే 3వ రోజు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. హాస్టళు /రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థుల ఇబ్బందులను నివారించేందుకు, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చిన్నపాటి మరమ్మతు పనులను సకాలంలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) కె.శ్రీనివాస్ తో కలిసి మహేశ్వరం మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మహేశ్వరం మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) కె.శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలతో పాటు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో రిపేర్లను గుర్తించి నివేదికను సిద్ధం చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. రిపేర్ల కోసం నివేదికను అందించాలని తెలిపారు. గతంలో కంటే ప్రస్తుతం వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. వేసవి సెలవుల నేపథ్యంలో వసతి గృహాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం వంటశాల, పాఠశాలలోని వంటగది, మెస్ మరియు పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల నుంచి ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు.మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల నందు ఎంసెట్ పరీక్షలు వ్రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అందిస్తున్న కోచింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులు ఉన్నతస్థాయి చేరుకునేలా మీరంతా విద్యను బోధించాలని, మీ విద్యార్థులు ఉన్నతస్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. మీరు ఉత్తమ పౌరులుగా, ఉన్నతస్థాయిలో ఉండే విధంగా, ఉపాధ్యాయునిగా తృప్తి చెందేలా బోధన చేయాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని, రాబోయో తరాలను మంచి పౌరులుగా తీర్చిదిద్దే వృత్తిలో ఉన్నందున మంచి బోధనను అందించాలని, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ అధికారి కేషు రామ్, తహశీల్దార్, మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి
## స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
## విద్యార్థుల సంఘం ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ శెట్టి మహేష్



నారాయణపేట ఏప్రిల్ 22: (లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం ఫీజురీయిం బర్స్మెంట్ నిధులు విడుదల చెయ్యకపోతే విద్యార్థులు తీవ్ర మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల సంఘం ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ శెట్టి మహేష్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులు ఈ పథకంపై ఆధారపడి ఉన్నత విద్యను కొనసాగిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టుతుందని విమర్శించారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నప్పటికీ, ప్రభుత్వంస్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఇటీవలి కాలంలో ఫీజులు చెల్లించలే క, సర్టిఫికెట్లు పొందలేక అనేక మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పై చదువుల కు వెళ్లలేక, ఉద్యోగ అవకాశా లు కోల్పోయి, కుటుంబాలకు భారంగా మిగిలిపోతున్న విద్యార్థుల పరిస్థితి అత్యంత విషాదకరమని అన్నారు. రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో ఇలా ఆటలాడ టం ఏ మాత్రంసహించబోదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే తన మొండి వైఖరిని విడిచి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని" స్పష్టం చేశారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం రాష్ట్ర భవిష్యత్తు ను ప్రమాదంలోకి నెట్టడమే నని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని శెట్టి మహేష్ డిమాండ్ చేసారు.

## అక్రిడిటేయేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకతతో పూర్తి చేయాలి
## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్22(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ జిల్లాలో మీడియా అక్రిడిటేయేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, దరఖాస్తుల సంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్‌ఓను అడిగి తెలుసుకున్నారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు.ఈ సమావేశంలో డీపీఆర్‌ఓ ఆయూబ్ అలీ, డిప్యూటి ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అరుణ, డీఎంఎస్సి సభ్యులు గడ్డం కేశవమూర్తి, బీఆర్ లెనిన్, వల్లాల జగన్, సంతోష్, నయిమ్, బుచ్చిరెడ్డి, మధు, సుధాకర్, గోకారపు శ్యామ్, బొల్లా ఆమర్ పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా చదువుల పండుగ

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

నారాయణపేట ఏప్రిల్ 22: (లోకల్ గైడ్)విద్యార్థుల ప్రతిభకు చదువు ల పండగ కార్యక్రమం ఒక వేదికగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నా రు. నారాయణపేట జిల్లాలో ఎఫ్ ఎల్ ఎన్ , ఎల్ ఐ పీ అమలులో మంచి పురోగతి సాధిస్తున్నాయని, ఈ నవక ల్పనలు రాష్ట్ర విద్యాశాఖకు దిక్సూచిగా మారాలని ఆయన ఆకాంక్షించారు.నారాయణపేట జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం. జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన "చదువుల పండుగ 2.0" కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై సరస్వతీ మాత చిత్రపటానికి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రెండు మూడేళ్ల కృషికి ఫలితం ఈ చదువుల పండగ 2.0. కార్యక్రమం అన్నారు. తాను రంగారెడ్డి జిల్లాలో ఉన్నప్పుడు నారా యణ పేట జిల్లాలో కొనసాగే విద్యా అభివృద్ధికి చేసున్న వినూత్న కార్యక్రమాల గురించి విన్నానని, తర్వాత కలెక్టర్లు కోయ శ్రీహర్ష, సిక్తా పట్నాయక్ లు జిల్లాలో విద్యాభివృద్ధికి చేసిన కృషిని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఆయన తెలిపారు. భవిషత్తు విద్యార్థులది అన్నారు. కొత్త కొత్త ఆలోచనలతో జిల్లా, రాష్ట్రం, దేశానికి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. విద్యతోనే నవ సమాజం నిర్మాణం సాధ్యమన్నారు. ఇప్పటి వరకు తాను కలెక్టర్ గా చేసిన మూడు జిల్లాల లో ఇలాంటి విద్యా కార్యక్ర మాలను చూడలేదని చెప్పారు. సమయం లేక మిగతా అన్ని ప్రదర్శనలు చూడలేక పోతున్నానని, కానీ అన్నింటిని రికార్డు చేసి తనకు పంపిస్తే తప్పకుండా చూస్తానని కలెక్టర్ విద్యా శాఖ అధికారులకు సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ప్రతీక్ జైన్ స్టాళ్లను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ప్రతి స్టాల్‌ను పరిశీలించి, రీడింగ్, స్పెల్-బీ, క్విజ్, గణితం వంటి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యా అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.కాగా ఈ కార్యక్రమం విద్యార్థులలో అభ్యాసంపై ఆసక్తి పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీయడానికి ఒక సమర్థ వేదికగా నిలిచింది.మండల స్థాయి పోటీల్లో విజేతలైన 3, 4, 5, 6, 7 తరగతుల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన తెలుగు, ఆంగ్లం, గణితం పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అదనంగా 6 మరియు 7 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో కూడా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొన్నారు.




### రాష్ట్రంలోనే మొదటిసారి వినూత్న పోటీలు

విద్యార్థులు ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలకు అదనంగా ఎల్బీ రీడింగ్, కాంప్రహెన్షన్, రైటింగ్, మెమరీ టెక్నిక్స్, వేదిక్ మ్యాథమెటిక్స్ వంటి అంశాలపై పోటీలను నిర్వహించడం రాష్ట్రంలోనే ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు తమ విద్యా కార్యక్రమాలను ప్రదర్శిస్తూ ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశాయి. బోష్ సంస్థ సి ఎస్ ఆర్ సహకారంతో అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి.స్వతః ఫౌండేషన్ వారు ఆర్థిక అవగాహన కార్యక్రమాలను, ఇంక్వి-ల్యాబ్ సంస్థ ద్వారా విద్యార్థుల ఆవిష్కరణలను ప్రదర్శించింది.డిజిటల్ ఈక్విటీ సంస్థ డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను, ఫ్యూచర్‌డాట్స్ సంస్థ కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలను పరిచయం చేసింది. ఆలోకిట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ ఒరేటర్స్ క్లబ్ ప్రదర్శనలో విద్యార్థులు తమ ఆంగ్ల నైపుణ్యాలను అద్భుతంగా చూపించారు.అంతకు ముందు జిల్లా విద్యా ప్రగతిపై జిల్లా విద్యాశా ఖాధికారి డా. ఎం. గోవింద రాజు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సర్వేలో నారాయ ణపేట జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ పనితీరులో రాష్ట్రంలో టాప్ 5 జిల్లాల్లో స్థానం సంపాదించిందని తెలిపారు.అలాగే నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో జిల్లాను గుర్తించారని వెల్లడించారు.ఉన్నత పాఠశాల స్థాయిలో అమలు చేస్తున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, వీటిని మరింత పద్ధతిగా, పకడ్బందీగా అమలు చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కట్టుబడి ఉన్నామని డీఈఓ తెలిపారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు నాగార్జున, శ్రీనివాస్, సైన్స్ అధికారి భాను ప్రకాష్, తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సెక్టోరల్ అధికారులు, మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మనాలి ఎన్.సి.సి క్యాంప్ కి ఎంపికైన దరిపల్లి విద్యార్థి - ఘనంగా వీడ్కోలు



ఖమ్మం:(లోకల్ గైడ్)దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, బీటెక్ ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ) కళాశాలలో ఎన్.సి.సి విభాగానికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి వరుణ్ త్రిలోక్ నేషనల్ ట్రెక్కింగ్ క్యాంప్ (మనాలి) కు ఎంపిక కావడంతో కళాశాల యాజమాన్యం మరియు ఎన్.సి.సి అధ్యాపకులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు కళాశాల ప్రిన్సిపల్ డా. దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ 10 రోజుల పాటు జరిగే ట్రైనింగ్ కోసం 11(టి) బెటాలియన్ ఖమ్మం నుంచి సెలెక్ట్ అయిన ఐదుగురిలో ఒకరు దరిపల్లి విద్యార్థి కావటం కళాశాలకి గర్వ కారణం అని, తమ కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తుండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎన్.సి.సి క్యాంపులు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇన్చార్జ్ చైతన్య, ఎన్.సి.సి కేర్ టేకర్ మరియు ఏవో చిరంజీవి, వివిధ విభాగాల అధిపతులు ప్రవీణ్ కుమార్, మానస, సద్దాఫ్, శ్రీను, రవి కుమార్, శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది ప్రసన్నలక్ష్మి, రేహమతి, రామయ్య, కళాశాల మరియు ఎన్.సి.సి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వరుణ్ త్రిలోక్ విద్యార్థి నీ ఘనంగా సెండాఫ్ చేశారు.




## ధరిత్రి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ టౌన్ ,ఏప్రిల్22(లోకల్ గైడ్ న్యూస్) :హనుమకొండ,భూమిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా రూపొందించిన "ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్‌నైట్ (ఏప్రిల్ 1530)" పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెరుగుతున్న వాతావరణ, భూ కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పనిలో పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని సూచించారు. పక్షం రోజుల పాటు నిర్వహిస్తున్నమదర్ ఎర్త్ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు మొక్కల నాటడం చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే ఏక వినియోగ ప్లాస్టిక్‌ను నివారించడం, గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించడం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, పర్యావరణహిత కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడం వంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ కోసం సైకిల్ ర్యాలీలు, ఉదయం నడకలు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. వెంకట గిరిరాజ్ గౌడ్, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, కుడా ప్లానింగ్ అధికారి అజిత్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఎన్‌జీసీ కన్వీనర్ ఎస్. శ్రీనివాస స్వామి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ సత్తా చాటింది. కనివిని ఎరుగని స్థాయిలో విద్యార్థులు ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరిలలో ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిదారు. జాతీయ స్థాయిలో అత్యంత కఠినమైన ఈ పరీక్షలో ఎస్ ఆర్ కాలేజ్ విద్యార్థులు టాప్ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. జేఈఈ మెయిన్స్ లో పి. శ్రీ చరణ్, మొదటి ర్యాంకు సాధించారు. డి. త్రిశల్ 42వ ర్యాంక్ సాధించగా, ఎన్. మైత్రేయి 45వ ర్యాంకు దక్కించుకున్నారు. ఎల్. దివిజ జ్యోతిర్మయికి 142వ ర్యాంకు వచ్చింది. ఎమ్. శ్రీధర్ కు 162వ ర్యాంకు, కె. ప్రణయ కుమార్ 178వ ర్యాంకు, జి. యువన్ చంద్ర కి 179వ ర్యాంకు, డి. ఇకాక్ 188వ ర్యాంకు, బి. సందీప్ కి 203వ ర్యాంకు, ఎల్. సాయి దీపక్ కు 225వ ర్యాంకులు వచ్చాయి. అలాగే 254, 263, 264, 276, 284, 290, 296తో పాటు ఎస్ ఆర్ విద్యాసంస్థల నుండి మెత్తం 313, 343, 347, 381, 395, 409, 437, 459, 470, 480, 490, 498వ ర్యాంకు వరకు సాధించారు. మొత్తం 3562 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కు క్వాలిపై అయ్యారని చెప్పటానికి తాము గర్వపడుతున్నామని యాజమాన్యం వెల్లడించింది. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ మరియు డైరెక్టర్ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ లో మా విద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల మేము గర్వపడుతున్నాము, విద్యార్థుల కఠోరశ్రమ, అధ్యాపకుల అంకితభావం, వినూత్నబోధనా పద్ధతులే ఈ అఖండ విజయానికి పునాది అని కొనియాడారు. విద్యార్థులకు అకాడమిక్ తో పాటు వారిపై వత్తిడిలేకుండా పోటీ పరీక్షలకు సిద్ధం చేయడంలో ఎస్ ఆర్ విద్యా సంస్థ ఎప్పుడూ ముందుంటుందని మరొకసారి నిరూపించబడిందని పేర్కొన్నారు. జేఈఈ అడ్వాన్స్ లో కూడా మా విద్యార్థులు ఇదే ఉత్సాహాన్ని, ప్రతిభను కనబరుస్తారని ఆశిస్తున్నాం అని తెలిపారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థుల బంగారు భవిష్యత్ కి ఎస్ ఆర్ విద్యా సంస్థ కేరాఫ్ గా నిలుస్తుందన్నారు.

## రాజీవ్ రహదారి (హైవే) పరిసర గ్రామాల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రోడ్డు పక్కన చెత్త పేరుకుపోకుండా కట్టుదిట్టమైన చర్యలు

డీపీఓ, డీఎల్పీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



పెద్దపల్లి, ఏప్రిల్ – 22:(లోకల్ గైడ్)రాజీవ్ రహదారి (హైవే) వెంట ఉన్న గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, రోడ్డు పక్కన ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాజీవ్ రహదారి గర్రెపల్లి నుండి రామగుండం వరకు రోడ్డు పక్కన ఎక్కడా చెత్త వేయకుండా నిరంతరం శుభ్రత నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హైవే వెంట ఉన్న గ్రామాలు రోడ్డు పక్కల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహించాలని, గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు పక్కన చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పి సీఈఓ నరేందర్,సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ కు సన్మానం -సమర్ధ వంతమైన పరిపాలనకు దక్కిన గౌరవం

-గ్రామ అభివృద్ధి , ప్రజాశ్రేయస్సు కొరకే అంకితం




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 22 : కారేపల్లి ఎండోమెంట్ కి సంబంధించిన వారాంతపు సంత నుండి గ్రామపంచాయతీకి రావలసిన పన్నును సమర్ధవంతంగా వసూలు చేసినందుకుగాను ఖమ్మం జిల్లా డీపీఓ తేజావత్ రాంబాబు బుధవారం సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ)ను , ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి లను శాలువాతో ఘనంగా సత్కారించడం జరిగింది . గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచే దిశగా తీసుకున్న చర్యలు , ఎటువంటి వత్తిళ్లకు లోనుకకుండా సమర్ధ వంతమైన పరిపాలన కొనసాగడం అభినందనీయమని ఈ సందర్భంగా డీపీఓ పేర్కొన్నారు. పంచాయతీ నిధులను సక్రమంగా వసూలు చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలన్నారు .ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ , గ్రామ పంచాయతీ కార్యదర్శిలు , గ్రామపంచాయతీ సిబ్బంది , గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో భక్తి వాతావరణం నడుమ పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22ఆలయ ఆవరణలో దాతల సహకారంతో నిర్మించిన కాలక్షేప (ఆశీర్వచన) మండపాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ప్రారంభించారు. అలాగే భక్తుల నివాసార్థం నిర్మించిన గృహాల ప్రారంభోత్సవం నిర్వహించడంతో పాటు పలు కాటేజ్ పనులకు శంకుస్థాపన చేశారు.గత సంవత్సరం శంకుస్థాపన చేసిన పనులకు ఏడాది వ్యవధిలోనే ప్రారంభోత్సవం జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ పాత కమిటీ అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యుల పదవీకాలాన్ని మరో మూడు సంవత్సరాల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఆలయ కమిటీ చైర్మన్‌గా శనిగరం కమలాకర్ రెడ్డి కొనసాగుతుండగా, సభ్యులుగా బందారి



యాదగిరి రెడ్డి, గట్టగోని రామ గౌడ్, కొత్త కాపు రాజారెడ్డి, పాత లక్ష్మీరాజ్యం, ఎర్రబోయిన దేవయ్య, కందాడి బాల్ రెడ్డి, కర్రోల్ల శంకర్ గౌడ్, నల్ల అంజయ్య, చింతల నర్సింలు కొనసాగనున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ,చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో మహిమగలదని, స్వామివారి అనుగ్రహంతోనే తనకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కలిగిందని తెలిపారు.మతభేదాలు లేకుండా భక్తి భావంతో సేవ చేయడం తన అదృష్టమని పేర్కొన్నారు.మండుతున్న ఎండల్లో కూడా భారీ సంఖ్యలో వచ్చిన భక్తులను స్వాగతిస్తూ, ఆలయానికి రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యాలు కల్పించడం తనకు లభించిన భాగ్యమని అన్నారు.చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి విశేషంగా జరిగిందని ప్రశంసిస్తూ, అందుకే ఆయనను తిరిగి చైర్మన్‌గా నియమించామని తెలిపారు.ప్రతి ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోతుందని, కోరికలు కోరిన వారికి స్వామివారు వరప్రదుడిగా నిలుస్తారని అన్నారు.భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నర్సింగరావు, రమేష్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసి నాయక్, దేవరాజ్ గౌడ్, సుతారి రమేష్, తిరుమల గౌడ్, బల్యాల సుదర్శన్, ఐరెని నరసయ్య, రాజగౌడ్, గంప ప్రసాద్, గోనే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు సామాజిక సేవలో ముందుండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి......వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్22(లోకల్ గైడ్ న్యూస్):వయోవృద్ధులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు.బుధవారం హనుమకొండ జడ్పీ హాల్ ప్రాంగణంలో ఉన్న వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హనుమకొండ ఆధ్వర్యంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ (టెస్కాన్), హైదరాబాద్ సౌజన్యంతో రాగి జావ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధులు డే కేర్ సెంటర్లలో అందుబాటులో ఉన్న పుస్తక పఠనం, ఫిజియోథెరపీ, వినోద కార్యక్రమాల వంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. తమ జీవిత అనుభవాలను, వివిధ రంగాల్లోని జ్ఞానాన్ని సమాజానికి పంచాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.వేసవికాలంలో వయోవృద్ధుల ఆరోగ్య రక్షణకు రాగి జావ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో కలిసి కూర్చొని మాట్లాడుకునే అవకాశం ఉందని, చెస్, క్యారమ్ వంటి ఆటలు, ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణిలో సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ డే కేర్ సెంటర్‌లోని సేవలను పరిశీలించగా, నిర్వాహకులు వివరాలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ, వయోవృద్ధులకు చట్టపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ట్రిబ్యునల్ వ్యవస్థ అందుబాటులో ఉందని చెప్పారు.ట్రిబ్యునల్ సభ్యురాలు అనితా రెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007" ద్వారా వయోవృద్ధులకు అనేక హక్కులు, అవకాశాలు లభిస్తున్నాయని, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఉన్న ట్రిబ్యునల్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్



హనుమకొండ అధ్యక్షులు దామెర నర్సయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం వరంగల్ అధ్యక్షులు, కార్యదర్శులు అన్నూరి చంద్ర మౌళి, దేవాచారి, బన్నూ ఆరోగ్యదా సేవా సొసైటీ కార్యదర్శి కిరణ్మయి, సి.డబ్ల్యూ.సి సభ్యులు కజాంపురం దామోదర్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు నాగులగాం నర్సయ్య, కార్యదర్శి తేరాల యుగంధర్, కోన్ రెడ్డి మల్లారెడ్డి, సిరాజుద్దీన్, నీతా, శ్రీధర్, హసన్‌పర్తి, కాకతీయ యూనివర్సిటీ ప్రాంత సీనియర్ సిటిజన్స్ సంస్థల ప్రతినిధులు, వివిధ సంస్థల బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ నుండి మున్సిపల్ కొ ఆప్షన్ ఎన్నికల కోసం బిజెపి నాయకులు నామినేషన్ వేయటం జరిగింది.





లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22:కామారెడ్డి పురపాలక సంఘం కో ఆప్షన్ ఎన్నికల సందర్భంగా గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాజీ ప్రజా ప్రతినిధుల కోటా కోసం మాజీ కౌన్సిలర్ లు పెద్దబోయిన ప్రవీణ్, హన్మడ్ల మానస, విశ్రాంత గెజిటెడ్ ఉద్యోగి ప్రభాకర్ రెడ్డి, మైనారిటి కో ఆప్షన్ సభ్యులుగా షైక్ వసీమ్, నసీమ్ భేగం లు నామినేషన్ దాఖలు చేయటం జరిగింది.

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేయండి

బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ను ఆహ్వాన పత్రికను అందించిన

ఈధులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్




( లోకల్ గైడ్ షాద్ నగర్)నందిగామ మండలం ఈధులపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 25,26 వ తేదీలలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈధులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ను షాద్ నగర్ వారి కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, చెవుల బాస్కర్, శ్రీధర్ గౌడ్, మరియు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

రైతులు ఎవరు ఆధైర్య పడొద్దు

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (లోకల్ గైడ్ తెలంగాణ)రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని



శాస్త్రి నగర్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్, కదంబపూర్, సుద్దాల, రేగడి మద్దికుంట గ్రామాలలో సింగిల్ విండోల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలో 1500 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారని తెలిపారు.మండలంలో రైతుల మక్కలు అధికంగా పండించారని మక్కలు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసేందుకు వీలులేదని త్వరలోనే స్థలం చూసి కొనుగోలు కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేస్తామని అన్నారు.రైతులు ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని సుల్తానాబాద్ మండలంలోని 16 కోట్ల పై చీలికు బోనస్ రైతులకు వచ్చిందని తెలిపారు. గత వర్షాకాలంలో 8 కోట్ల 71 లక్షలు వచ్చాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. . గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలుపు దోపిడి చేశారని 15 కిలోల నుండి 20 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయాలని అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 15% మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవసాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు అలాగే రైతుల వివిధ రకాల ధాన్యానికి సంబంధిత రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజ కొనుగోలు చేస్తామని ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రామన్న, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, మాజీ ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అమోఘం

'కాయకల్ప' బృందం ప్రశంసలు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :స్థానిక ప్రభుత్వ వైద్యశాల రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, నిర్వహిస్తున్న రికార్డులు అద్భుతంగా ఉన్నాయని 'కాయకల్ప' ఎక్స్టర్నల్ అసెస్మెంట్ టీం సభ్యులు డాక్టర్ రఘు పూజారి మరియు డాక్టర్ జోత్స్న కొనియాడారు. బుధవారం ఆసుపత్రిని సందర్శించిన ఈ బృందం, ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తం చేసింది. ?తనిఖీలో భాగంగా బృందం సభ్యులు ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించారు. ల్యాబ్, నర్సింగ్ సేవలు, వ్యాక్సినేషన్ ప్రక్రియ, మెడికల్ రికార్డ్స్ మరియు డాక్టర్ల పనితీరును నిశితంగా పరిశీలించారు. జనరల్ మరియు పీడియాట్రిక్ వార్డులతో పాటు డెంటల్ సర్వీసెస్, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్లను తనిఖీ చేశారు. 30 పడకల చిన్న ఆసుపత్రి అయినప్పటికీ, ఇక్కడ అందుతున్న డయాలసిస్ మరియు పోస్టుమార్టం సౌకర్యాలను చూసి బృందం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. చికిత్స పొందుతున్న రోగుల నుండి నేరుగా ఫీడ్ బ్యాక్ తీసుకున్న అధికారులు, అందుతున్న సేవల పట్ల రోగులు వ్యక్తం చేసిన సంతోషాన్ని అభినందించారు.?ముస్కాన్, ఎన్క్వాష్ అవార్డులే లక్ష్యం కావాలి!ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లు,




నర్సింగ్ ఆఫీసర్ల అంకితభావాన్ని చూసి అధికారులు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట ఆసుపత్రి కేవలం 'కాయకల్ప' అవార్డుతోనే సరిపెట్టుకోకూడదు. ఇక్కడి ప్రమాణాలను చూస్తుంటే భవిష్యత్తులో ముస్కాన్ మరియు ఎన్క్వాష్ వంటి జాతీయ స్థాయి గుర్తింపులు కూడా సాధిస్తుందన్న నమ్మకం మాకు ఉంది.పర్యావరణం మరియు పరిశుభ్రతకు ప్రాధాన్యంఆసుపత్రి ఆవరణలో ఉన్న ఎకో ఫ్రెండ్లీ మొక్కలు, పచ్చదనం మరియు పరిశుభ్రమైన వాతావరణంపై బృందం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యంగా శానిటేషన్ సిబ్బంది పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి, స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆవులను తరలిస్తున్న అక్రమార్కుల అరెస్టు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఆవులను తరలిస్తున్న నిందితులను అరెస్టు చేసినట్లు తాళ్ల గురజాల ఎస్ఐ బి రామకృష్ణ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణ సమీపంలో బుధవారం పోచమ్మ గడ్డ ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మహేంద్ర బొలెరో వాహనంలో టిఎస్19టి 2172 నెంబర్ గల వాహనం అతివేగంగా వెళ్తుండగా ఆపి తనిఖీ చేయగా అందులో 7ఆవులు,1కోడెలేగా లను బంధించి వాటికి త్రాగడానికి కనీసం నీరు,గడ్డి లేకుండా క్రూరంగా పరిమితికి మించి తీసుకెళ్తుండగా వెంటనే ఆ వాహన డ్రైవర్ రామటెంకి పరమేష్,పెద్దపల్లికి చెందిన గౌస్ ఖాన్ అనే ఇద్దరు కలిసి ఆవులను చింతలమానపల్లి సంతలో కొనుక్కొని సిద్దిపేటలోని కసాయి దుకాణంలో అమ్మడానికి తరలిస్తున్నారని తెలిపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.వెంటనే ఆ ఆవులను,వాహనాన్ని స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించి వారిపై మూగజీవుల అక్రమ రవాణా చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పై అవినీతి ఆరోపణల విషయంలో

# జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఖండన

-గేట్ కారేపల్లి యూవ నాయకులు




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 22 : కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అవినీతి ఆరోపణల విషయంలో జగదీశ్ రెడ్డి చేసిన " చెప్పుతో కొడతా " అనే వ్యాఖ్యలను గేట్ కారేపల్లి గ్రామ యువత బుధవారం నాడు గ్రామ యూవత సమావేశామై తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ



ప్రజాస్వామ్యంలో ఇలాంటి అనుచిత , అసభ్య పదజాలం ఉపయోగించడం తగదు . ప్రజా సమస్యలపై చర్చలు మర్యాదపూర్వకంగా, బాధ్యతతో జరగాలి అనీ అన్నారు. "ఒకవేళ చెప్పాల్సి వస్తే" తెలంగాణ ఉద్యమంలో ఉన్న నాయకులకు ఒక్క పదవి కూడా ఇవ్వని వాళ్లని అనాలి. కుటుంబంలో అందరికీ పదవులు ఇచ్చి , పేద విద్యార్థులకు అన్యాయం చేసిన వాళ్ళని అనాలి , సుమారు ఆరు నెలలు పూర్తి కేబినెట్ మంత్రులు లేకుండానే పాలన నడిపిన వాళ్లను అనాలి. ఇలాగే ఇంకా చెప్పుకుంటూ పోతే 100 పేజీల నోట్బుక్ కూడా సరిపోదు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి , ప్రజా నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గేట్ కారేపల్లి గ్రామ యూవ నాయకులు ముక్తకంఠంతో వ్యాఖ్యణించి ఖండించడం జరిగింది.

## ఉమ్మడి జిల్లా నుండి వేరుపడి'కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం' ఆవిర్భావం



కరీంనగర్ ఎప్రిల్ 20(లోకల్ గైడ్):-తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ, గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్లు ఇప్పటికీ పాత 9 జిల్లాల పరిధిలోనే కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి విడిపోయి, నూతనంగా 'కరీంనగర్ జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్' ఏర్పాటు కావడం ఒక చారిత్రక పరిణామం.గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 55 మండలాలు, 707 ప్రాథమిక సహకార సంఘాలు గా ఉండేవి. ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా యూనియన్ పరిధిలోకి 16 మండలాలు, 243 గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు వచ్చాయి. ఏప్రిల్ 20, సోమవారం రోజున రాష్ట్ర గొర్రెల పెంపకందారుల సహకార ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బీ సుబ్బారాయుడు చేతుల మీదుగా హైదరాబాద్ లో నూతన కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ పత్రాన్ని అధికారికంగా స్వీకరించిన జిల్లా యూనియన్ అడక్ కమిటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ తో పాటు డైరెక్టర్లు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, దానే ఓదెలు కురుమ, కాల్వ సురేష్ యాదవ్, చిగుర్ల శ్రీనివాస్ కురుమ, అగిత రవీందర్ కురుమ, ముక్కెర సదానందం యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, దాడి సదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కరీంనగర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్. లింగారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, యూనియన్ కార్యాలయ సిబ్బంది ఎం.డి. పాషా, నూక ప్రశాంత్ తదితర అధికారులు ఈ ప్రక్రియలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ హడక్ కమిటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ మాట్లాడుతూ నూతన జిల్లా యూనియన్ ఏర్పాటుతో గొర్రెల పెంపకందారులకు మరింత చేరువగా సేవలు అందుతాయని, పాలన పరంగా ఇబ్బందులు తొలగి సంఘాలు మరింత బలోపేతం అవుతాయని మల్లేశం యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీపీఐ(ఎం)నాయకులు గడ్డంమల్లయ్య మృతి -నివాళ్లు ఆర్పించిన సీ పీ ఐ (ఎం )నాయకులు



కారేపల్లి(లోకల్ గైడ్): సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన గడ్డం మల్లయ్య(65) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. బుధవారం ఆయన మృత దేహాన్ని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు సందర్శించి పార్టీ జెండాను కప్పి నివాళ్లు ఆర్పించారు. అనంతరం దాసరి సైదులు అధ్యక్షత జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి ప్రాంతంలో పార్టీ కార్యక్రమాల జయప్రదంకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించే వారన్నారు. సింగరేణి ఉద్యోగిగా పని చేసిన సమయంలో సిఐటియులో చురుకైన పాత్ర పోషించారని గుర్తిచేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా తాను పాల్గొనడమే కాకుండా తన సహచారిని గడ్డం ధనమ్మ ని సైతం భాగస్వామి చేసేవాడన్నారు. మల్లయ్య మఅతి కుటుంబానికే కాకుండా పార్టీ కూడా తీరనిలోటన్నారు. మఅతుడు మల్లయ్యకు భార్య ధనమ్మ, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మల్లయ్యకు నివాళ్లు ఆర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ, వైరా డివిజన్ కమిటీ సభ్యులు బానోత్ బన్సీలాల్, శాఖ కార్యదర్శి తేజావత్ చందర్, నాయకులు పచ్చిపాల నరసయ్య, ఎల్లావుల రాములు, కడారి నాగేశ్వరరావు, ఎల్లబోయిన రామారావు, సర్పంచ్ గుగులోతు వరలక్ష్మి రాజు, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పచ్చిపాల తిరపయ్య, కొమ్ము వెంకన్న, రెడ్డెబోయిన జగ్గయ్య, పచ్చిపాల వెంకట్, సోమయ్య, రవి, కొమరయ్య, ఐలయ్య, రమేష్, దేవుజ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో కదలని ఆర్టీసీ బస్సులు

పోలీసులు ప్రయత్నాన్ని అడ్డుకున్న కార్మికులు

పోలీసులకు ఆర్టీసీ కార్మికుల మధ్య వాగ్వాదం

ఉదయం నుంచి నిలిచిపోయిన బస్సులు

బస్టాండ్ అవుట్ వద్ద బైఠాయించిన కార్మికులు

ఆర్డీవో వచ్చి నచ్చ చెప్పిన వినని ఆర్టీసీ కార్మికులు

పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్టీసీ కార్మికులు



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెబాట కామారెడ్డి డిపోలో ఉద్రిక్తత దారితీసింది. తెల్లవారుజాము ననే డిపోకు చేరుకున్న ఆర్టీసి కార్మికులు బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ప్రైవేట్ బస్సులను తిప్పేందుకు పోలీసుల సహాయంతో ఆర్టీసీ అధికారులు ప్రయత్నించిన కామారెడ్డిలో ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. దీంతో కామారెడ్డి పట్టణ సిఐ నరహరి తో పాటు పోలీస్ సిబ్బంది, ఆర్టీసీ కార్మికులతో వాగ్వాదం నెలకొంది. పోలీసులు సహకరించాలంటే ఆర్టీసీ కార్మికులు నినాదాలు చేశారు. ఆర్టీసీ డిపో లాలో కామారెడ్డి బాన్సువాడలో ఆర్టీసీ కార్మికుల విధులు బహిష్కరించి డిపో గ్యారేజీ లేదట డిపో కార్యాలయం ఎదుట నిరసన



తెలిపారు. ప్రయాణికులు కు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నే ఏర్పాట్లు చేస్తున్నామని తాత్కాలిక సిబ్బందిని నియమించి బస్సుదామని ఆర్టీసీ డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు మాత్రం అడ్డుకొని సమ్మె విజయవంతం చేశారు. కామారెడ్డి ఆర్డీవో గిరి డిపో కార్యాలయం ఆర్టీసీ కార్మికులతో చర్చించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఆర్టీసీ బస్సులను నడవనివ్వమంటూ ఆర్టీసీ కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పోలీసులు తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆర్డీవో వై వి గిరి కితెలిపారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నామని వేరే గొంతమ్మ కోరికలు కోరడం లేదని ఆర్టీసీ కార్మికులు తెలిపారు. పోలీసుల ఓవరాక్షన్ తో ఆ కామారెడ్డి ఆర్టీసీ డిపో నుంచి అవుట్ గేటు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. టెంటు వేసి బయటయించారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కామారెడ్డి బస్టాండ్ లకు ఇతర ప్రాంతాలకు చెందిన బస్సులను రాకుండా అడ్డుకోవడంతోపాటు డిపో నుంచి బయటకు బస్సులు వెళ్లకుండా టెంటు వేసి బైఠాయించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా రాజ్యాధికార పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. పోలీసుల మధ్య, ఆర్టీసీ కార్మికుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో బురదలో ముగ్గురు కార్మికులు పడిపోవడంతో పోలీసుల తీరిపై సిఐ నరహరి పై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యత కొనసాగాలని ప్రభుత్వం దిగివచ్చి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. దీంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాల వైపు పరుగులు తీయడంతో పాటు అధిక రేటు చెల్లించి ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణికులు ప్రయాణం చేశారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు......... -- సర్పంచ్ భాషవేణి సరోజన మల్లేశం యాదవ్



కరీంనగర్ ,ఎప్రిల్ 22(లోకల్ గైడ్):-రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని చేగుర్తి గ్రామ సర్పంచ్ భాషవేణి సరోజన మల్లేశం యాదవ్ సూచించారు.బుధవారం కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి



గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సరోజన మల్లేశం యాదవ్ మాట్లాడుతూ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తుందని తెలిపారు.తక్కువ ధరకు ఆశ చూపే దళారుల మాటలు నమ్మి నష్టపోవద్దని, ఐకేపీ సెంటర్లలోనే పారదర్శకమైన తూకం, మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షీప్ బ్రీడర్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్, ప్రత్యేక అధికారి శైలజా, గ్రామ కార్యదర్శి రాజమల్లయ్య,గ్రామ ఉపసర్పంచ్ గాలిపల్లి రవిందర్, వార్డు సభ్యులు కాంపెల్లి కిరణ్, చామనపల్లి లావణ్య,కాంగ్రెస్ నాయకులు, రైతుల తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞానపు చీకట్లను పారద్రోలే అక్షర దీపం

విద్యార్థుల భవితకు దిశానిర్దేశం

....ప్రముఖ ఆంగ్లోపన్యాసకులు డాక్టర్ జి వెంకట దుర్గారావు

ఘనంగా జరిగిన వినాయకపురం లిటిల్ బర్డ్స్ పాఠశాల వార్షికోత్సవం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : గ్రామీణ ప్రాంతంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వినాయకపురం లిటిల్ బర్డ్స్ విద్యా సంస్థ వార్షికోత్సవం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ ఆంగ్లోపన్యాసకులు, బహుభాషా కోవిదులు డాక్టర్ జి వెంకట దుర్గారావు తన ప్రసంగంతో అందరినీ ఆలోచింపజేశారు.సంస్కృత శ్లోకంతో ప్రారంభమైన జ్ఞాన యజ్ఞంకార్యక్రమం సంప్రదాయబద్ధంగా సరస్వతీ దేవి శ్లోకంతో ప్రారంభమైంది. "జయ నీలోత్పల విరాజితే జయ మాతంగ తనయే' అంటూ సాగిన ఈ స్తుతి సభికులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. అన్ని భాషలకు తల్లి వంటి సంస్కృత భాషను నేర్చుకోవాలని, అది మన మూలాలను గౌరవించడమేనని వారు పిలుపునిచ్చారు.గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించే జ్యోతిప్రొఫెసర్ డాక్టర్ జి వెంకట దుర్గారావు తన ప్రసంగంలో గురువు ప్రాముఖ్యతను వివరిస్తూ "అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా" అనే శ్లోకాన్ని ఉదహరించారు. మన కళ్లకు అజ్ఞానమనే పొరలు కమ్మినప్పుడు, జ్ఞానమనే అంజనంతో ఆ పొరలను తొలగించి మనకు ప్రపంచాన్ని చూపేవాడే నిజమైన గురువు అని ఆయన కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలో విద్యా కుసుమసంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ధనరాజు, వారి సతీమణి వైస్ ప్రిన్సిపాల్ కృషిని వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఒక ఏజెన్సీ లేదా వెనుకబడిన గ్రామీణ ప్రాంతంలో విద్యా సంస్థను నడపడం ఎంతో సాహసోపేతమైన విషయమని, లాభాపేక్ష లేకుండా విద్యార్థుల కోసం వారు పడుతున్న తపన అభినందనీయమని అన్నారు.విద్యార్థులే దేశ భవిష్యత్తు క్లాస్‌రూమ్‌లోనే దేశ భవిష్యత్తు నిర్మించబడుతుందని, ఇక్కడి నుంచే రేపటి ఐఏఎస్ అధికారులు, రాజకీయ నాయకులు, మేధావులు ఉద్భవిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విద్యా యజ్ఞంలో కేవలం యాజమాన్యమే కాకుండా గ్రామస్తులు, రాజకీయ నాయకులు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని హితవు పలికారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరించాయి. అక్షరమే ఆయుధంగా మలచుకుని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ చేసిన నృత్య ప్రదర్శనలు విద్యార్థులను తల్లిదండ్రులను ఎంతో ఆలోచింపజేశాయి.

## భరత్ ఆర్ట్స్ అకాడమీ 13వార్షికోత్సవ వేడుకలు బాలరాముని పురస్కారాలు,శ్రీరామనవమి వేడుకలు

అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు

లలిత ఫౌండర్ ప్రెసిడెంట్ భరత్ ఆర్ట్స్ అకాడమీ రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఈరోజు రవీంద్రభారతలో భరత్ ఆర్ట్స్ అకాడమీ 13 వార్షికోత్సవవేడుకలు, బాలరామునివుష్కరాలు,శ్రీరామనవమి




వేడుకలుఅంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు బిలలిత ఫౌండర్ ప్రెసిడెంట్ భరత్ ఆర్ట్స్ అకాడమీ రవీంద్ర భారతిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.అన్ని రకాల కళారూపాలు ప్రదర్శించారునాట్య మయూరి నృత్య నికేత అవార్డు గ్రహీతలుఅద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు.శాస్త్రీయ సంగీతం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు.సంగీత/నృత్య కళారూపాలలో ఉత్తమ కూచిపూడి నృత్య ప్రదర్శనలు వివిధ రంగాలలో ప్రసిద్ధి ప్రఖ్యాతలుగాంచిన వారికి అవార్డుతో పుష్ప గుచ్చం శాలువతో ఘనంగా సన్మానించారు.మందా లక్ష్మి శ్లోక రెడ్డి,విజయ పద్మ బావిరిశెట్టి ,కళానిధి డ్యాన్స్ అకాడమీ వారికి అవార్డు ప్రధానం చేశారు శాస్త్రీయ సంగీతం మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా భరత్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ అధ్యక్షురాలు లలిత మాట్లాడుతూ ఆసాధారణమై ప్రతిభకనబరిచి నవారికిసత్కరించడంమాకుఆనందంగా ఉంది.అనిఅన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య విన్యాసాలు సబికుల ను. ఆనందంప చేశాయి.ముఖ్య అతిథిగా కోలేటి దామోదర్ గుప్తాపోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్పాల్గొనిఅవార్డుగ్రహీతలనుసన్మానించారు.ఎస్.ఎస్. రాజు ,చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ మాట్లాడుతూ కళలను ప్రదర్శించే వాళ్లను కళలను ప్రోత్సహించే వారిని సన్మానించే వారినీ కళలు పట్ల ఆసక్తి చూపించే వారంటే చాలా ఇష్టపడతానని అక్కడికి వచ్చి తమ ప్రదర్శించిన విద్యార్థులను ఆయన సన్మానించారు అభినందనలు తెలియజేశారు.గౌరవ అతిథి డాక్టర్ జి. నిర్మల,తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సంగీత,పద్మజ శ్రీ లహరి మ్యూజిక్ అకాడమీ,భారతి భారతి కర్ణాటక సంగీతం, ఉమాదేవిశ్రీ వాగ్దేవి సంగీత అకాడమీ,విష్ణుప్రియ అరవింద్ , శ్రీ సరస్వతి స్వరాలయం నాట గురువులు రేఖ వోలేటి అభినయ దర్పణ ఆర్ట్స్ అకాడమీ, లలిత పద్మావతికార్తికేయ నృత్యక్షేత్ర భరతనాట్యం నృత్యసంస్త కె. విజయలక్ష్మి వైష్ణవి ఆర్ట్స్ అకాడమీ, మాధురి సహస్ర షణ్ముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్, పావని శ్రీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రెడిషనల్ ఆర్ట్స్, వాసవి వాసవి డాన్స్ అకాడమీ అనూష అఖిల్ ,దేవిక కూచిపూడి నృత్యాలయ, గౌరీ శ్రీ నృత్య డ్యాన్స్ అకాడమీ. సరిత శ్రీ శ్రీ అపర్జిత నాట్య గురుకులం, రజిని మై నృత్యాంజలి డాన్స్ అకాడమీ,నివేదిత నివేధ్యం కేరళ క్లాసికల్ డాన్స్ అకాడమీ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు భరత్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ లలిత మాట్లాడుతూ రవీంద్ర భారతిలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థినీలు కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థినిలు నూతన ఉత్సాహం మన సాంప్రదాయం సంస్కృతి సాంప్రదాయాలు కళలకు అవగాహన కల్పించడం మంచి సాంప్రదాయంగా ఉందని ఈ సందర్భంగా భరత్ ఆర్ట్స్ అకాడమీ కౌంటర్ లలితకు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు

## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు ఉచిత కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు: రాజన్న సిరిసిల్ల ఎస్ఈ వేణు మాధవ్ వెల్లడి



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఎన్పీడీసీఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. రాజన్న సిరిసిల్ల సర్కిల్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు 1427 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కేంద్రాలను సర్వే చేపట్టి విద్యుత్ కనెక్షన్లు జీ+ఖూ పథకం కింద ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు . ఇందులో భాగంగా బుధవారం గంభీరావుపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు నెం. 02 , 09లకు 2 మీటర్లు మంజూరు చేసి ఏర్పాటు చేశామని చెప్పారు . అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా మీటర్, మీటర్ బాక్స్ , సర్వీస్ వైర్ , ఎంసీబీ , స్విచ్ బోర్డు , ఎర్తింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు . పనులు కొనసాగుతున్నాయని ఇవి పూర్తిగా ఉచితమని చెప్పారు . చిన్నారుల కోసం నిర్వహించే ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో గానో దోహదపడుతుందని తెలిపారు.విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించగలుగుతున్నారని ఎస్ఈ వేణు మాధవ్ తెలిపారు.

## మియాపూర్ డివిజన్‌లో సైబరాబాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ ఘన ప్రారంభం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, ఎంఏ నగర్ కాలనీలలో నిర్వహించిన సైబరాబాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ (సీసీఎస్‌డీ) కార్యక్రమాన్ని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీ శశిరేఖ, మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీఎంసీ అధికారులు, జలమండలి అధికారులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ..సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా క్లీన్ స్వీప్ డ్రైవ్‌ను చేపట్టామని తెలిపారు. కాలనీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం కోసం ప్రతి విభాగానికి ఒక ఆటో లేదా టిప్పర్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కాలనీలలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే నిర్మాణ వ్యర్థాలు (సీఅండ్ డీ) తొలగించేందుకు ప్రతి రెండు విభాగాలకు ఒక టిప్పర్, ఒక జేసీబీని వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని చెప్పారు. విభాగాల వారీగా చేపట్టిన చర్యలు, ఇంజనీరింగ్ విభాగం, ఫుట్‌పాత్‌లు, మధ్యభాగాల మరమ్మతులు, టౌన్ ప్లానింగ్ విభాగం, ఆక్రమణల తొలగింపు, ఎలక్ట్రికల్ విభాగం, వేలాడుతున్న వైర్ల తొలగింపు, యూబీడీ విభాగం-చెట్ల కొమ్మల కత్తిరింపు, తోటల పర్యవేక్షణ రోడ్లపై చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ డ్రైవ్ ప్రధాన ఉద్దేశమని గాంధీ తెలిపారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సైబర్‌బాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది చేస్తున్న కృషిని ఆయన ప్రశంసిస్తూ, ఒకే రోజు భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ అధికారులు, జలమండలి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు -కూలీల గొంతుక ఏ.ఐ.కే.ఎం.ఎస్. ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా మహాసభలలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వి. కోటేశ్వరరావు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 22. ( లోకల్ గైడ్).అఖిల భారత రైతు -కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నల్లగొండ జిల్లా 11వ మహాసభ శాలి గౌరారం మండల పరిధి ఇటుకల పహాడ్ గ్రామంలో జరిగాయి. మహాసభకు ముందుగా రైతు -కూలీ సంఘం అరుణ పతకాన్ని జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి రైతు -కూలీ ఉద్యమంలో అమర వీరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టడంతో ప్రతినిధులు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ..దేశంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా పాలకులు విస్మరించారని అన్నారు. దేశానికి అదికార మార్పిడి జరిగి 79ఏండ్లవుతున్న నేటికీ రైతు పండించిన పంటకు మద్దతు ధర లేదని అన్నారు. రైతు పండించిన పంటకు రైతే ధర నిర్ణయించే హక్కు కోసం ఏ.ఐ.కే.ఎం.ఎస్ పోరాడుతుందని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులు కొనుగోలు చేస్తున్న ఉత్పదక (ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, వ్యవసాయ పనిముట్లు) ధరలకంటే పండించిన పంటకు తక్కువ ధర ఉన్నదని అన్నారు. అతిపెద్ద పారిశ్రామిక వేత్త అదానీ ఆదాయం ఒకే రోజుకి 16వందల కోట్లు ఉన్నదని, కష్టపడే రైతుకు మాత్రం ఆత్మహత్యలే మిగులు తున్నాయని అన్నారు. సామ్రాజ్యవాద విత్తన పరిశ్రమలు రైతులను దోపిడి చేస్తున్నాయి అన్నారు. రైతు-కూలీల కుటుంబాలు దివాలితీసి కుటుంబ పోషణ భారంగా ఉన్నదని అన్నారు. భూమిలేని నిరుపేదలందరికి భూ పంపిణి జరగాలని అన్నారు. భారత దేశంలో భూ సంస్కరణలు జరగాలని అన్నారు. మనదేశంలో ఉన్న సంపదను సామ్రాజ్యవాద దేశాలు తరలించుకు పోతున్నదని అన్నారు.ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత రైతు -కూలీ సంఘం పీడిత ప్రజల తలలో నాలుకలా మేగిలిందని అన్నారు. ఎర్రజెండా పేదలకు లక్షల ఎకరాల భూమిని పంచిందని అన్నారు. దున్నేవానికే భూమి అనే నినాదంతో పోరాటాలు జరిగాయని, యానాల మల్లారెడ్డి, పలస బిక్షం, బూరుగు అంజయ్య, తోట సోమయ్య లాంటి అనేక మంది పీడితులను ఏకంచేసి విప్లవాగ్ని రగిలించారని అన్నారు. నేడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు నల్లచట్టాలను, విత్తన, విద్యుత్ చట్టాలను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని అన్నారు. దేశంలో అనేక మంది చేతిలో పనిలేక వలసలు వెళుతున్నారనీ. 2005లో వలసలను నివారించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందని, 16కోట్లకు పైగా పేదలు ఉపాధి హామీ పనులకు వెళుతున్నారని, నేడు బీజేపీ ప్రభుత్వం పాత చట్టాన్ని ఎత్తివేసి వి బి జీ రాం జీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై అదారపడే విధంగా మార్చిందని అన్నారు. పేదల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే మోడీ ప్రభుత్వ దివాలకోరు విధానాలపై రైతు -కూలీ ఉద్యమాలను తీవ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ గత ఉద్యమాలను సమీక్షించింది, భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించుకొన్నది. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సిలువేరు జానయ్య, కోశాధికారి గజ్జి రవి, జిల్లా నాయకులు వేముల శంకర్, అంబటి కృష్ణ మూర్తి, అంబటి నర్సయ్య, కల్లూరి అయోధ్య, బీరెడ్డి సత్తిరెడ్డి, కుంభం వెంకటేశం, బూరుగు సత్తయ్య, పజ్జూరు ఉపేంద్ర, బి వి చారి, పోలె పవన్, మామిడోజు వెంకటేశ్వర్లు, రావుల లింగయ్య, అంబటి మహేష్, జయరాజ్, యాదమ్మ, సుజాత, శైలజ, సునీత, పుష్ప, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత వడ్డెర సంఘం సమ్మేళనం ఘనంగా నిర్వహించారు వడ్డెర సమ్మేళనం డాక్టర్ లోకేష్ వేముల యువజన అధ్యక్షుడు నేషనల్ .సభాధ్యక్షుడు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి)అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వడ్డెర సమ్మేళనం డాక్టర్ లోకేష్ వేముల యువజన అధ్యక్షుడు నేషనల్ .సభాధ్యక్షుడు నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దండుగుల మైసయ్య మంజుల హనుమయ్య తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ .పి గోపాల్ మేడ్చల్జిల్లాకార్మికఅధ్యక్షుడు .ఆధ్వర్యంలో అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం. పర్యవేక్షణలో జరిగింది.ఈ పదవు లు కుత్బుల్లాపూర్ కాంసెన్సీ .గాజులరామారం డివిజన్ లో పదవులు ఇవ్వడం జరిగినది .కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ . వేముల తిరుమల దేవి . నేషనల్ సెక్రటరీ ఎం శేఖర్ . నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వరికుప్పల శ్రీనివాస్ నేషనల్ యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల శ్రీనివాస్ . లాయర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్ అడ్వకేట్. తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ గోగుల స్వామి . తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ఆలకుంట్ల రాజమ్మ . అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం. ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి విజయవంతం చేయడం జరిగినది.

## దుద్దేపూడి. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం..



ఖమ్మం సత్తుపల్లి ఏప్రిల్ 22 :లోకల్ గైడ్ :సత్తుపల్లి మండల పరిధిలోని దుద్దేపూడి గ్రామంలో సత్తుపల్లి లైన్స్ క్లబ్, లయన్స్ ఐ హాస్పిటల్ , వైరా ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి. రవిచంద్ర 200 మంది కంటి పరీక్షలు నిర్వహించి, 30 మందికి కంటి ఆపరేషన్స్ గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు లైన్స్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను అభినందించారు. లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ ఐ హాస్పిటల్ నిర్వాకులు లయన్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, డాక్టర్ రవిచంద్ర,కంటి ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ గొగడ రవి, సెక్రటరీ లయన్ యం.ఎస్.ఎన్. వి. రమణ, లయన్ ట్రెజరీ చల్లగుండ్ల అప్పారావు, సర్పంచ్ శ్రీమతి మొరంపూడి అనసూర్య, ఉప సర్పంచ్ మోరంపూడి శ్రీధర్ , లైన్స్ క్లబ్ సభ్యులు, వృద్ధులు, గ్రామ ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల పంట కొనుగోలు వెంటనే చెయ్యాలి: చిన్నకోడూరులో బీఆర్ఎస్ మహాధర్నా



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఏప్రిల్22:బుధవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో నిర్వహించిన రైతు మహాధర్నాలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసిన రైతులు నెలల తరబడి ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందించి రైతులు పండించిన పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని, లేకపోతే రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ హెచ్చరించారు.గతంలో పంటల కొనుగోలుకు తక్షణ చర్యలు తీసుకుని రైతులకు నష్టం లేకుండా చూసిన సందర్భాలను గుర్తుచేస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు గిట్టుబాటు ధరలు, సమయానికి కొనుగోలు వంటి అంశాలు అత్యవసరమని పేర్కొన్నారు.రెండు రోజుల్లో మార్కెట్‌కు వచ్చిన పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రహదారి దిగ్బంధం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలను ఎప్పటికప్పు డు కండిషన్‌లో ఉంచుకో వాలి: అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్.



నారాయణపేట ఏప్రిల్ 22:(లోకల్ గైడ్) జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ని పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పరిధి లో వినియోగంలో ఉన్న పెట్రోల్ కార్లు, ఎస్ ఎచ్ ఓ వాహనాలను అదనపు ఎస్పీ డి ఏ ఆర్ ఎండి రియాజ్ ఉల్ హక్ సమగ్రంగా పరిశీలించా రు. ఈ సందర్భంగా వాహ నాల మెయింటెనెన్స్, వినియోగ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వాహనాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వాహనాలు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా, సక్రమమైన కండిషన్‌లో ఉండేలా చూసుకోవాలని అన్నారు.వాహనాలకు సంబంధించిన చిన్న చిన్న లోపాలైమైన ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేయించాలని మీూ, =× విజయ్ భాస్కర్ మరియు సిబ్బందికి ఆదేశించారు. ప్రతి రోజూ వాహనాలను శు భ్రపరచడం, వాటర్ సర్వీసింగ్ చేయించడం, సమయానుకూలంగా ఆయిల్ మార్చడం వంటి నిర్వహణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.రాత్రి సమయంలో నిర్వహించే పెట్రోలింగ్ మరింత సమర్థవంతంగా ఉండేలా అన్ని పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం తిరిగేలా చూడాలని, వాటికి +ూ వ్యవస్థను అనుసంధానం చేసి ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని సూచించారు. పెట్రోలింగ్ సమయపాలన, కవరేజ్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అదేవిధంగా పోలీస్ వాహన డ్రైవర్లకు నిరంతర శిక్షణ కార్యక్రమాలు (వర్క్‌షాపులు) నిర్వహిస్తూ డ్రైవింగ్ నైపుణ్యాలు, ట్రాఫిక్ సైన్‌బోర్డులు, వాహన యాంత్రిక అంశాలపై అవగాహన పెంచాలని సూచించారు. డ్యూటీ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, విధుల్లో ఉన్నప్పుడు యూనిఫాం నిట్ టర్న్ అవుట్ పాటించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏం టి ఓ ఆర్ ఐ విజయ్ భాస్కర్, పోలీస్ వాహన డ్రైవర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## సిద్దిపేటలో ఆర్టీసీ సమ్మెకు హరీష్ రావు సంఘీభావం -- కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ డిమాండ్



సిద్ది పేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఏప్రిల్22:సిద్దిపేట ఆర్టీసీ డిపో వద్ద తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అక్కడికి వెళ్లి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని విమర్శించారు. రెండున్నర సంవత్సరాలుగా ఓపిక పట్టిన కార్మికులు చివరికి సమ్మెకు దిగాల్సి వచ్చిన పరిస్థితి దురదృష్టకరమన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం ఆర్టీసీ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని రక్షించాల్సిన ప్రభుత్వం, ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్తోందని ఆరోపించారు.హైదరాబాద్‌లో ఆర్టీసీని ప్రైవేటు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మహాలక్ష్మి పథకం తర్వాత డ్రైవర్లు, కండక్టర్లపై ఒత్తిడి పెరిగిందన్నారు. కొత్త డ్రైవర్ల నియామకం లేకపోవడం వల్ల పాత సిబ్బందిపై భారం అధికమైందని తెలిపారు.అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించగా, తెలంగాణలో ఎందుకు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన చెక్కులు కూడా చెల్లకపోవడం బాధాకరమన్నారు.సమ్మె కారణంగా కాంట్రాక్ట్ డ్రైవర్లను తీసుకురావడం ద్వారా ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హరీష్ రావు స్పష్టం చేశారు.



## ప్రాథమిక పాఠశాలన ఆకస్మికత్వానికి చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్



లోకల్ గైడ్ ప్రతినిధి+మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీలోని 35 వార్డులో ఆకస్మిక పర్యటనవిద్య ,వైద్యంలో రాజీలేదు ఎమ్మెల్యే మురళి నాయక్‌పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు లేకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహంపాఠశాలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోమని డిఈఓ ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదేశాలుతెలంగాణ ప్రభుత్వం రేవంత్ పాలనలో విద్య వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని మహబూబాద్ ఎమ్మెల్యే డా" భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మహబూబాద్ మున్సిపాలిటీలోని 35వ వార్డు వెంకటేశ్వర బజారు నందు ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే మురళి నాయక్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం 10:30 గంటలకే ఉపాధ్యాయులు, విద్యార్థులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే డిఇఓ రాజేశ్వరరావు కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి పాఠశాలకు సమయపాలన పాటించని ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ విద్యా ,వైద్యం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుంటుందని దీనిలో భాగంగానే డైట్, మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు స్నాక్స్, టిఫిన్ అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఉపాధ్యాయులు వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్యే మురళి నాయక్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు....ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ తో పాటు మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఖలీల్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రమేష్,మాజీ వార్డు కౌన్సిలర్ చలమాల నారాయణ మాజీ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్,మాజీ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీను,సురేష్, రాజేష్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....



# వేగవంతంగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి..

**సత్తుపల్లి:.. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావులిఉమ్మడి ఖమ్మం జిల్లాకు సీతారామ ద్వారా గోదావరి సాగునీరు సరఫరాలి**

యాతాలకుంట టన్నెల్ పనులను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లలతో కలిసి పరిశీలించి, అధికారులతో సమీక్షించిన మంత్రి త



ఖమ్మం/సత్తుపల్లి,(లోకల్ గైడ్) సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాల జిల్లా కలెక్టర్ లు అనుదీప్ దురిశెట్టి, అంకిత్ లతో కలిసి మంత్రి తుమ్మల విస్తృతంగా పర్యటించారు. సత్తుపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు అశ్వారావుపేట ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామన్నారు. సత్తుపల్లి మండలంలోని యాతలకుంట టర్మినల్‌కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనుల్లో చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. గోదావరి లో వరదలు వచ్చేలోపు టర్మినల్ ఎగువ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు 5 నుంచి 10 వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మే నెలాఖరులోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ల పనులను పూర్తి చేయాలని, వర్షాకాలానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆరు స్ట్రక్చర్ల నిర్మాణాన్ని అందువబాటులోకి తీసురావాలని సూచించారు. సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. మొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు.ఇంకా మిగిలిన భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్టు కేసులు లేదా భూసంబంధిత సమస్యల కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. చిన్న, చిన్న భూ సమస్యల కారణంగా పనులు నిలిచిపోవడం సమంజసం కాదని, రైతులతో చర్చించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను సమయానికి తెలియజేయకుండా పనులు నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.భూసేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.యాతాలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకుని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి రాత్రింబవళ్లు పని చేసి ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాజీవ్ కాలువ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ జలాలు అందకపోయినా వైరా ఆయకట్టు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు గోదావరి జలాలను మళ్లించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా వేంసూరు, దమ్మపేట మండలాలకు కూడా నీరు అందించే అవకాశముందని అన్నారు .నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించ వచ్చని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువ వ్యవస్థ పూర్తవుతుందని, మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్‌లను వినియోగించి గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లోని 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.పాలేరు ప్రాంతానికి గోదావరి జలాలు చేరాలంటే జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాల్లోని మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందించడమే కాకుండా మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేసి పినపాక నియోజక వర్గంలో 16,500 ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు.సీతారామ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తేనే ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి ఉభయ జిల్లాలను సస్యశ్యామలంగా మార్చగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, మట్టా దయానంద్, ప్రజా ప్రతినిధులు, ఉభయ జిల్లాల ఇంజనీరింగ్, ఇరిగేషన్, పోలీస్, ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\